సాక్షి 24|7
విజయనగరం
మంగళవారం 2-1-2018

నిలదీతలు తప్పవా...

గిర్రున ఏడాది దాటిపోయింది. మళ్లీ జన్మభూమి - గ్రామ సభలకు సమయం ఆసన్నమైంది. ఏడాదిగా ఎదురు చూస్తున్న జనంలో రేషన్‌కార్డులు... పింఛన్లు... ఇతర పథకాలు అందుతాయో లేదోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అందనివారు ఏమైనా నిలదీస్తారేమోనన్న భయం అధికారులను వెంటాడుతోంది. అన్నింటా అధికారులను ఇరికించాలన్నదే అధికార పక్షం యత్నంగా కనిపిస్తోంది. జిల్లాలో వచ్చిన దరఖాస్తుల్లో భారీగా కోతపెట్టి అరకొరగా రేషన్ కార్డులు... నామమాత్రంగా పింఛన్లు మంజూరు చేసి చేతులు దులుపుకున్నట్టు తెలుస్తోంది. వీటిపై జనంనుంచి ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయోనని యంత్రాంగం కలవరపడుతోంది.



జన్మభూమి పోస్టర్ ఆవిష్కరణ

- అధికారుల గుండెల్లో మొదలైన గుబులు
- పథకాల అమలులో విఫలంపై జనంలో ఆగ్రహం
- జన్మభూమిలో నిలదీసేందుకు సన్నద్ధం
- రేషన్‌కార్డుల్లోనూ భారీ కోత
- నామమాత్రంగానే అందిస్తున్న పింఛన్లు
- ఆస్తుల పంపిణీపైనా స్పష్టత లేదు
- నేటినుంచి జన్మభూమి గ్రామసభలు

విజయనగరం గంటస్తంభం/పార్వతీపురం: జిల్లాలో మంగళవారం నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించనుంది. ఏటా జనవరి నెలలో ఊరూరా ఈ కార్యక్రమాన్ని

- మిగతా 2వపేజీలో ▶

ఆనందం అర్ణవమైతే...

ఉత్సాహం ఉరకలెత్తింది. ఆనందానికి పట్టపగ్గాల్లేకపోయింది. కొత్త వత్సరానికి స్వాగతం పలికే వేళ... యువత కేరింతలు... ఆనందంతో నృత్యాలు... సందడిగా కేక్ కటింగ్‌లు... పరస్పరం శుభాకాంక్షలు... ఒకటేమిటి? ఏడాదిగా ఎదురు చూసిన ఆ రోజు రావడంతో వారిలో ఆనందం అర్ణవమైంది. విజయనగరం పట్టణంలో 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి నిర్వహించిన వేడుకల్లో ఓ భాగమే ఇది.



నలిగిపోతున్నారు

- ✔ సిబ్బంది కొరతతో పంచాయతీరాజ్‌లో పని భారం
- ✔ అధికారపార్టీ నేతల నుంచి తీవ్ర ఒత్తిళ్లు
- ✔ నిబంధనలకు విరుద్ధంగా దూషణలు
- ✔ కమీషన్లు తీసుకుంటున్నారంటూ ఆరోపణలు
- ✔ జిల్లాలో పనిచేయలేకపోతున్న అధికారులు



ముందుకెళ్తే నుయ్యి... వెనక్కెళితే గొయ్యి... అన్నట్టుంది జిల్లాలోని అధికారుల పరిస్థితి. పనులు చేయంగానే... పరిశీలన చేయకుండా బిల్లులు ఇచ్చేయమని ఓ వైపు ప్రజాప్రతినిధుల ఒత్తిడి... మరోవైపు అలా గుడ్డిగా బిల్లులిచ్చేస్తే... తమనుంచి రికవరీ చేసేస్తున్న అధికారుల వైఖరి. బిల్లులు ఇవ్వకుంటే కమీషన్లు అడుగుతున్నారంటూ కొత్తగా అపవాదు. ఇలా దినదినగండంగా గడుపుతున్న అధికారులు జిల్లా వదిలిపోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం సాక్షిగా పాలకపక్ష ఎమ్మెల్యేలు... సభ్యులచే మాటకాయాల్సి రావడంపై వారంతా మనోవ్యధ చెందుతున్నారు.

సాక్షిప్రతినిధి, విజయనగరం:

జిల్లాలో ప్రభుత్వాధికారుల పరిస్థితి దినదిన గండంగా మారింది. అధికారపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి కింది స్థాయి నేతల వరకూ పాలకపక్షనేతలు వారు చెప్పినట్లు చేస్తే తప్ప మనుగడ సాగించలేని దుస్థితి నెలకొంది. కేంద్ర మంత్రి అశోక్ గజపతి నుంచి గ్రామ సర్పంచ్ వరకూ అందరూ అధికారులను హీనంగా చూస్తున్నారు. ఇన్నాళ్లూ ఏదో ఒకచోట ఇలాంటి సంఘటనలు ఎదురవుతున్నా... తాజాగా ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులతో జిల్లా అధికారులు అవమాన భారంతో కుంగిపోతున్నారు. టీడీపీ నేతల నుంచి రక్షణ పొందడానికి జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది మార్గాలు అన్వేషిస్తున్నారు. అవసరమైతే బదిలీపై

- మిగతా 2వపేజీలో ▶

కొంప ముంచిన విద్యుత్ వెలుగులు

కొత్త సంవత్సర ఉత్సవాల్లో డీజే... హైఓల్టేజ్ విద్యుత్ వెలుగులు 200మంది పిల్లల కళ్లకు ఇబ్బంది కలిగించాయి. కళ్లమంటలు... చూపు మందగించడంవంటి సమస్యలతో సతమతమయ్యారు. పార్వతీపురం ఆర్డీఓ జోక్యంతో వారికి వైద్యపరీక్షలు అందాయి.

7-లో

5న జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి

జన్మభూమి - మావూరు కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల ఐదో తేదీన బొబ్బిలి రానున్నట్టు విశ్వసనీయ వర్గాల భోగట్టా. ఆ రోజు సంస్థాన్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేయబోయే సభలో పాల్గొంటారని తెలుస్తోంది.

16-లో

ఏడాదితోపాటే అంతమైన జీవితాలు




వెంకటేష్

ఈశ్వరరావు

2-లో

మరి కాసేపట్లో 2017 సంవత్సరం ముగిసిపోతోంది. 2018 సంవత్సరం ఆరంభం కానుంది. సరిగ్గా అదే సమయాన్ని ఎంతో ఉత్సాహంగా గడపాలని భావించినఆ ఇద్దరి జీవితానికీ అవే చివరి క్షణాలయ్యాయి. అంతవరకు ఆడుతూ, పాడుతూ, కేరింతలు కొడుతూ సందడిగా గడిపారు. ఇక కాసేపట్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్‌చేయాలని సంకల్పించారు. దానిని తీసుకురావడానికి వెళ్తున్న తరుణంలో మృత్యువాత పడ్డారు. వారు ప్రయాణిస్తున్న వాహనమే వారి పాలిట మృత్యుశకటమయ్యింది. ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి అలా ప్రాణాలు వదిలేశారు.



రోడ్డుకు దూరంగా బోల్తాపడ్డ ఆటో

ఏడాదితోపాటే అంతమైన జీవితాలు


కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

- ఇద్దరి ప్రాణాలు బలిగొన్న న్యూఇయర్ సరదా
- కేక్ కోసం బైక్‌పై వెళ్లిన అన్నదమ్ములు
- రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి
- రెండు కుటుంబాల్లో నెలకొన్న విషాదం


సంఘటనా స్థలం నుంచి ఆటోలో తరలిస్తున్న మృతదేహాలు



చీపురుపల్లి:

ఆ ఇద్దరూ అన్నదమ్ముల పిల్లలు. న్యూ ఇయర్ సంబరాల వేళ మృత్యువాత పడి కన్నవారికి కడుపుకోత మిగిల్చారు. అంతవరకూ అందరితో కలసిమెలసి... కేక్ తెచ్చేందుకు స్నేహితుడి బండిపై వెళ్లిన వారు అక్కడినుంచే అనంతలోకాలకు చేరుకున్నారు. ఈ సంఘటన కుటుంబ సభ్యుల్ని... మిత్రులను హతాశులను చేసింది. సంబరాల్లో మునిగిన గ్రామంలో ఒక్కసారిగా విషాదం అలముకుంది.

మండలంలోని మెట్టపల్లి గ్రామానికి చెందిన యలకల ఈశ్వరరావు(17), యలకల వెంకటేష్(18) ఇద్దరూ వరుసకు అన్నదమ్ములు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో న్యూఇయర్ కేక్ తెచ్చేందుకు మెట్టపల్లి నుంచి చీపురుపల్లి పట్టణానికి స్నేహితుని పల్సర్ బైక్‌పై బయలు దేరారు. అలజంగి, నాగంపేట మధ్యలో తోటపల్లి కాలువ వద్దకు వచ్చే సరికి ఎదురుగా చీపురుపల్లి నుంచి పేరిపి వెళుతున్న ఆటో ఎదురయ్యింది. ఆటో వీరి వాహనాన్ని దాటుకుంటూ వెళ్లిపోతున్న సమయంలో వెనుక భాగం ద్విచక్ర వాహనానికి తగిలిందో ఏమో.. బైక్ కాస్తా అదుపు తప్పి కింద పడిపోవడంతో ఈశ్వరరావు, వెంకటేష్‌ల తలకు బలమైన గాయాలయ్యాయి. అక్కడికక్కడే ఇద్దరూ ప్రాణాలు వదిలారు. ఈశ్వరరావు పట్టణంలోని ఎస్‌వీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా, వెంకటేష్ గరివిడి ఎస్‌డీఎస్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు.

ప్రమాదంపై కానరాని స్పష్టత

ప్రమాదం జరగడానికి గల కారణాలపై స్పష్టత కానరావడం లేదు. ఈశ్వరరావు, వెంకటేష్ ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన జరిగిన ప్రదేశంలో ఉన్న ద్విచక్ర వాహనాన్ని చూస్తే ఆ వాహనానికి కనీసం డామేజ్ కూడా జరగలేదు. ప్రమాదాన్ని గమనించిన ఆటో డ్రైవర్ రామారావు ఆటోలో నుంచి దూకేసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిపోయాడు. ఆటో డ్రైవర్ మాట్లాడుతూ ఆటోకు ఎదురుగా ఢీకొట్టలేదని, వెనుక భాగంలో తగిలి ఉంటుందని చెబుతున్నాడు. ఎదురెదురుగా వాహనాలు ఒకేసారి రావడంతో కన్‌ఫ్యూజ్ అవ్వడంతోనే ప్రమాదం జరిగి ఉంటుందని ఎస్‌ఐ టి.కాంతికుమార్ చెప్పారు. ద్విచక్ర వాహనం జిగ్‌జాగ్‌గా వస్తుండడంతో ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ కన్‌ఫ్యూజ్ అయినట్లు డ్రైవర్ చెబుతున్నాడని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

నిలదీతలు తప్పవా...

మొదటి పేజీ తరువాయి

నిర్వహించి ప్రజలనుంచి వినతులను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని చెబుతోంది. కానీ వాటిలో ఏవీ పరిష్కారం కాకపోవడంతో లబ్ధిదారుల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఈ నెల రెండో తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి గ్రామ సభల్లో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు నిలదీతలు తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల ముందు తెలుగుదేశంపార్టీ ఇచ్చిన హామీల్లో చాలావరకూ నెరవేరకపోవడం... అరకొరగా అమలు చేస్తున్న పథకాల్లో చాలావరకూ అర్హులకు అందకపోవడం, జన్మభూమి కమిటీ సభ్యుల పెత్తనం, ప్రతీ పనికి పైసలు ఇవ్వనిదే పని జరగకపోవడం వంటి కారణాలు ఈ సారి జరిగే జన్మభూమి– మా ఊరు వేదికగా అధికారులను, పాలకులను ప్రశ్నించేందుకు ప్రజలతోపాటు వారికి అండగా ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ, వామపక్షాలు సిద్ధమవుతున్నాయి.

సంక్షేమ పథకాలు వారికే...

ప్రభుత్వం అందిస్తున్న పౌరసరఫరాలు, పింఛన్లు, రుణమాఫీ, గృహనిర్మాణం, డ్వాక్రా రుణమాఫీ, ఉపాధికల్పన వంటి పథకాల్లో లబ్ధిదారులకు తీవ్ర అన్యాయమే జరుగుతోంది. జన్మభూమి కమిటీ సభ్యుల ఆమోద ముద్ర పడనిదే ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందడం లేదు. పింఛను, రేషన్ కార్డు, ఇళ్లు ఇలా ఏది కావాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల చేయి తడపందే పని జరగడం లేదన్నది జిల్లావాసుల మాట. గృహ నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుడినుంచి రూ. 20వేల నుంచి రూ. 25వేల వరకు వసూలు చేస్తున్న విమర్శలు వినిపిస్తున్నాయి. రేషన్ కార్డు కావాలన్నా, పింఛన్ మంజూరు చేయాలన్నా రూ. 3వేల నుంచి రూ. 5వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అరకొరగా ఇస్తున్న సంక్షేమ పథకాలు కూడా పచ్చ కండువా కప్పుకున్న వారిని ఎంచి మరీ ఇస్తున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అర్హులైన లబ్ధిదారులు నష్టపోతున్నారు.

సభలకు ఏర్పాట్లు పూర్తి

ప్రభుత్వం జనవరి 2వతేది నుంచి 11వ తేది వరకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. గతంలో మండలం, పురపాలక సంఘాల్లో అధికారులు రెండు బృందాలుగా విడిపోయి రోజుకు మూడు, నాలుగు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తే ఈ సారి అందుకు భిన్నంగా ప్రతి గ్రామంలో ప్రతిరోజూ రోజుకో అంశంపై గ్రామసభ నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు 10 అంశాలు ఇప్పటికే నిర్దేశించింది. ఆ మేరకు సిద్ధం కావాలని ప్రభుత్వం ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ అధికారులను సిద్ధం చేశారు. మండలానికో నోడల్ అధికారిని నియమించారు. వారు మండలస్థాయి అధికారులను సిద్ధం చేశారు. జిల్లాలో ఉన్న 920 గ్రామపంచాయతీలు, 149 పురపాలక వార్డుల్లో కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలమంతా పర్యటించేందుకు ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు సిద్ధమయ్యారు. రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్ విజయనగరం పట్టణంలోని 21వ వార్డులో కార్యక్రమం ప్రారంభించనున్నారు. మండలాల్లో నోడల్ అధికారులు ప్రారంభిస్తారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు.


పరిమితంగా వచ్చిన రేషన్‌కార్డులు

రేషన్ కార్డుల్లో కోత

దరఖాస్తు చేసుకున్నవారందరికీ జన్మభూమిసభల్లో పథకాలు అందిస్తామని పాలకులు చెప్పడంతో... లబ్ధిదారులు ఆశతో ఎదురు చూన్నారు. అయితే కార్యక్రమం ప్రారంభం కాకముందే రేషన్‌కార్డుల్లో కోత వేయడం గమనార్హం. జిల్లాలో 22వేల మంది రేషన్‌కార్డుల కోసం ఏడాది కాలంలో దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 19,251 దరఖాస్తుదారులు బీపీఎల్ రేషన్‌కార్డులకు అర్హులని అధికారులు గుర్తించి ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ఆ శాఖ అధికారులు కూడా వీటిని పరిశీలించి అర్హత గుర్తించి అప్‌లోడ్ చేయాలని ఆదేశించగా దాదాపు అన్నింటికి అర్హత ఉన్నట్లు గుర్తించారు. కానీ ప్రభుత్వం 5245 రేషన్‌కార్డులు మాత్రమే మంజూరు చేసింది. మిగతా వారి పరిస్థితి ఏమటన్నది తెలియట్లేదు. ఒక్కో మండలానికి నోడల్ అధికారి 100 రేషన్‌కార్డులు మంజూరు చేసే అధికారం ప్రభుత్వం ఇచ్చిందని, అర్హులుంటే అందులో ఇస్తారని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. అలా చూసినా మరో 3800 కార్డులు మాత్రమే అందుతాయి.

అరకొరగా పింఛన్లు

నియోజకవర్గానికి 2వేల పింఛన్లు మాత్రమే ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వీటిని నోడల్ అధికారులు మంజూరు చేస్తారు. వీటితోపాటు గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత ఉన్నవారు 9వేల మంది ఉండగా వారికి ఇస్తామని చెబుతున్నా ఇంతవరకు మంజూరు కాలేదు. అయితే వీరికిచ్చినా ఆశించే అర్హుల సంఖ్య వేలల్లో ఉంది. ప్రతి గ్రామంలో సగటున 30మందికిపైగా ఉండడం విశేషం. ఇక ఆస్తులు పంపిణీ చేస్తామని చెబుతున్నా దానిపై ఎలాంటి స్పష్టత లేదు. డీఆర్‌డీఏ నుంచి మాత్రమే రూ.430 కోట్లు డ్వాక్రా రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. దానిపైనా అనుమానాలే. ఇదే ఇప్పుడు అధికారుల్లో ఆందోళన కలిగిస్తోంది. జనాలు వీటిపై ఎక్కడ నిలదీస్తారని వారంతా ఆందోళనలో ఉన్నారు.

జిల్లా టీచర్లకు 'సావిత్రిబాయి పూలే' పురస్కారాలు

విజయనగరం అర్బన్:

జిల్లాకు చెందిన పలువురు మహిళా టీచర్లకు 'సావిత్రిబాయి పూలే' రాష్ట్రస్థాయి పురస్కారాలు లభించాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఉపాధ్యాయ పోస్టు కేడరుకు ఒకటి వంతున మొత్తం ఎనిమిది మందికి లభించాయి. కేజీబీవీ విద్యాలయాల కేటగిరీలో పి.శారద(ఇంగ్లిష్, గంట్యాడ కేజీబీవీ), వర్రి యర్రాయమ్మ(తెలుగు, జామి కేజీబీవీ), ఇ.ధనలక్ష్మి(ఎస్‌ఏ, చీపురుపల్లి కేజీబీవీ), సీఆర్‌టీ కేటగిరీలో కె.విజయలక్ష్మి(సంగీతం, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, చీపురుపల్లి), లచ్చిరెడ్డి నారాయణమ్మ (ఏఈటీచర్, నాన్ భవిత సెంటర్, గంట్యాడ)ఉన్నారు.

ఉన్నత పాఠశాల కేటగిరీలో పి.విక్టోరియారాణి (ప్రధానోపాధ్యాయురాలు, కొండవెలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయనగరం మండలం), సీహెచ్.సుజాత (స్కూల్ అసిస్టెంట్ టీచర్, రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంట్యాడ మండలం), ప్రాథమిక పాఠశాల కేటగిరిలో డి.రమాదేవి (సెకండరీ గ్రేడ్ టీచర్, వై.వి.పాలెం, కొత్తవలం మండలం) ఉన్నారు. ఈ నెల 3న విశాఖలో జరిగే కార్యక్రమంలో వీరికి పురస్కారాలు అందజేస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

నలిగిపోతున్నారు

మొదటి పేజీ తరువాయి

వెళ్లిపోయేందుకు సిద్ధమవుతున్నారు.

సిబ్బంది కొరత... పనులకు అవస్థ...

తాజా వివాదం చెలరేగిన పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగంలో అధికారులు సిబ్బందిపై పనిభారం అధికంగా ఉందనేది వాస్తవం. జిల్లాలో 100 మంది ఉండాల్సిన జేఈలు కేవలం 44 మంది వరకే ఉన్నారు. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో చేపడుతున్న నిర్మాణాలతో పాటు ఇటీవల వీరికి ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న చంద్రన్న బాట, మరుగుదొడ్ల నిర్మాణాలు, అంగన్‌వాడీ భవన నిర్మాణం పనుల బాధ్యత అప్పగించారు. దీనివల్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వాటికి బిల్లుల చెల్లింపుల్లో కాస్త జాప్యం జరుగుతోంది. ఇవేవీ పట్టించుకోకుండా అధికార పార్టీ నేతలు వీరిపై బిల్లుల చెల్లింపులకోసం ఎమ్మెల్యేలతో ఒత్తిడి తీసుకువస్తున్నారు.

చేసిన పనుల నాణ్యత పరిశీలించకుండా బిల్లులు చెల్లించడానికి అధికారులు వెనుకాడటంతో అధికారపార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు వారిపై దూషణలు, బెదిరింపులకు దిగుతున్నారు. అంతే గాదు బిల్లుల మంజూరు సమయంలో పర్సంటేజీలు తీసుకుంటున్నారని, వాటి లెక్కలు తేలకపోవడం వల్లనే బిల్లులు ఆలస్యం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

వెంటాడుతున్న రికవరీ భయం

అధికార పార్టీ నేతల ఒత్తిడికి భయపడి బిల్లులు చెల్లించేస్తే ఆడిట్, క్వాలిటీ కంట్రోల్ పరిశీలన సమయంలో ఎక్కడైనా దొరికిపోతే అధికారుల నుంచి రికవరీ చేస్తుండటంతో అధికారులు బిల్లుల చెల్లింపునకు వెనుకాడుతున్నారు. గడచిన రెండు మూడేళ్లలోనే జిల్లాలో రూ. 1.20 కోట్ల వరకు అధికారుల నుంచి ఈ విధంగా రికవరీ చేసేశారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల పరిధిలో ఇప్పటికే 72 మంది షోకాజ్ నోటీసులు అందుకున్నారు. వీరిలో పదవీ విరమణ పొందిన ఈఈలు, డీఈలు, జేఈలు మూడేళ్లుగా పింఛన్ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అనేక మంది అధికారులకు పదోన్నతి సైతం లభించలేదు. అంతేగాకుండా సామాజిక తనిఖీలు పూర్తి చేసేంతవరకు 50 శాతం వరకే బిల్లులు చెల్లించాలని ప్రభుత్వమే చెబుతుండటంతో అధికారులు ఆ విధంగానే చేస్తున్నారు. ఇంత ఒత్తిడి ఉన్నా ఉన్నతాధికారులు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ, చేసిన అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని ఇంజినీరింగ్ అధికారులు అంటున్నారు. అయితే చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, సిబ్బంది కొరతతో బిల్లుల మంజూరులో జాప్యం ఏర్పడుతోందని పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య విధులు నిర్వర్తించలేక బదిలీపై వెళ్లిపోవాలని ఒక్క పంచాయతీరాజ్ శాఖలోనే గాకుండా మిగతా శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కొంతమంది ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజా వివాదం సాక్షాత్తూ జిల్లా మంత్రి సమక్షంలోనే చెలరేగడం, ఆ సమయంలో ఆయన తమ నేతలను వారించి అధికారులకు భరోసా ఇవ్వలేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

ఏజెంట్లే వైద్యులు...!

ఉప రవాణా కమిషనర్ కార్యాలయం



- రూ. 50కే మెడికల్ సర్టిఫికెట్..
- రవాణా శాఖ కార్యాలయంలో నకిలీ సర్టిఫికెట్ల లొల్లి


విజయనగగరం ఫోర్ట్: ఏజెంట్ల తీరు వల్ల రవాణా శాఖాధికారులకు కొత్త తలనొప్పి ఎదురైంది. లైసెన్స్ రెన్యువల్ సమయంలో అర్జీదారులు సమర్పిస్తున్న మెడికల్ సర్టిఫికెట్లలో ఏవి అసలైనవో.. ఏవి నకిలీవో తెలియక తలలు పట్టుకుంటున్నారు. తాజాగా ఏజెంట్లే వైద్యుల పేరుతో నకిలీ మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తూ అటు అధికారులు ఇటు వాహనదారులను మోసం చేస్తున్నారు. రూ.50, రూ.100కే మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు చేసేస్తున్నారు. ఇదిలా ఉంటే కొన్ని సర్టిఫికెట్లను రవాణా శాఖధికారులు ఆమోదిస్తూ మరికొన్నింటిని తిరస్కరిస్తుండడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

ఎవరికి అవసరం..

డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితి అయిన తర్వాత రెన్యువల్ చేసుకునే వారు తప్పకుండా మెడికల్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. సదరు వ్యక్తి కంటి చూపు బాగుందని, ఆరోగ్యంగా ఉన్నాడని వైద్యుడు నిర్ధారించి సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాతే రవాణా శాఖాధికారులు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తారు.

సొమ్ము చేసుకుంటున్న దళారులు

వాహనదారుల అవసరాలను కొంత మంది ఎజెంట్లు సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ మెడికల్ సర్టిఫికెట్స్ ఇస్తూ వాహనదారులను దోచుకుంటున్నారు. వారం రోజులుగా చాలా నకిలీ సర్టిఫికెట్లను అధికారులు తిరస్కరించారు. దీంతో ఏం జరిగిందో తెలియక దరఖాస్తుదారులు లబోదిబోమంటున్నారు. ఇదిలా ఉంటే కొంత మంది ఏజెంట్లు వైద్యుడి పేరిట స్టాంప్ తయారు చేసుకుని నకిలీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రిజిస్ట్రేషన్ చేయించుకోని వైద్యుల పేరిట కూడా సర్టిఫికెట్లు జారీ చేయడం..రిజిస్ట్రేషన్ నంబర్ వేయకపోవడంపై అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో వారు నకిలీ సర్టిఫికెట్లను తిరస్కరిస్తున్నారు.



రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా ఇచ్చిన మెడికల్ సర్టిఫికెట్

నంబర్ తప్పనిసరి

వాహనదారుడి చూపు బాగుండడంతో పాటు ఆరోగ్యంగా ఉన్నట్లు ఎంబీబీఎస్ వైద్యుడు సర్టిఫికెట్ ఇవ్వాలి. అలాగే అతని రిజిస్ట్రేషన్ నంబరు కూడా వేయాలి. ఫొటోపై కూడా వైద్యుడి స్టాంప్ ఉండాలి. ఇలా లేని సర్టిఫికెట్లను మాత్రం తిరస్కరిస్తాం.

– ఎ. దుర్గాప్రసాద్‌రావు, వెహికల్ ఇన్‌స్పెక్టర్

ఇలాగైతే పనిచేయలేం..

- అధికారపార్టీ నేతల తీరుపై మంత్రి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జిల్లా అధికారులు



మంత్రి రంగారావుకు ఫిర్యాదు చేస్తున్న జిల్లా అధికారులు

విజయనగరం గంటస్తంభం: జెడ్పీ సమావేశ భవనంలో ఆదివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు, జెడ్పీటీసీ సభ్యులు అధికారులపై వ్యవహరించిన తీరుతో మనస్తాపం చెందిన పలువురు తమ నిరసన గళం విప్పారు. ఈమేరకు రాష్ట్ర గనుల శాఖా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను సోమవారం కలిసి ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల సంఘ గౌరవాధ్యక్షుడు, జేసీ–2 నాగేశ్వరరావు, అధ్యక్షుడు, డీఆర్వో రాజుకుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులంతా జెడ్పీ అతిథి గృహంలో మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావును కలిసి ప్రజాప్రతినిధుల తీరును వివరించారు. ఇష్టానుసారంగా బెదిరిస్తే జిల్లాలో పనిచేయలేమని స్పష్టం చేశారు.

నేతలే ఇలా చేస్తే కార్యకర్తలు ఇంకా ఎలా వ్యవహరిస్తారోనని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే జన్మభూమి సభలకు హాజరు కాబోమని స్పష్టం చేశారు. మంత్రి రంగారావు స్పందిస్తూ, మరోసారి ఇటువంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

అధికారులను బెదిరించడం సరికాదు


విజయనగరం గంటస్తంభం: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గజపతినగరం ఎమ్మెల్యే కేఏ నాయుడు, బొండపల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ, విజయనగరం జెడ్పీటీసీ సభ్యుడు తుంపల్లి రమణ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను బెదిరించడం తగదని జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛను దారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రభూజీ అన్నారు. సభ్యులందరి సమక్షంలో బెదిరింపు ధోరణితో వ్యవహరించిన తీరు కారణంగా అధికారులు, ఉద్యోగులు అభద్రతా భావానికి గురయ్యారన్నారు. ప్రభుత్వం ఆయా ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆత్మస్థైర్యం దెబ్బతింది..

అంతకుముందు కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను కలిసిన అధికారులు జెడ్పీ సమావేశంలో జరిగిన సంఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మీ ముందే అధికార పార్టీ నాయకులు తమను బెదిరించారని, దీంతో ఆత్మస్థైర్యం దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. జెడ్పీ సమావేశాలు జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లాలని సీఈఓ వెంకటేశ్వరరావును ఆదేశించారు.

పెదపెంకిలో అగ్ని ప్రమాదం

- ఐదు పూరిళ్లు, ఆరు పశువుల శాలలు దగ్ధం
- రూ. 2 లక్షల ఆస్తి నష్టం



కాలిపోయిన ఇళ్లు

బలిజిపేట: మండలంలోని పెదపెంకిలో సోమవారం జరి గిన అగ్ని ప్రమాదంలో ఐదు పూరిళ్లు, ఆరు పశువుల శాలలు దగ్ధమయ్యాయి. గ్రామంలోని పిలకవీధిలో ఉన్న కొన్న పోలయ్య, కన్నయ్య, అప్పయ్య లక్ష్మం, పోలయ్యలకు చెందిన పూరిళ్లతో పాటు నంద లక్ష్మం, దాలయ్య, ఎల్లయ్య, పైడమ్మలకు చెందిన పశువుల శాలలు అగ్నికి ఆహుతయ్యాయి. వీధిలో ఉన్నవారందరూ పంట పొలాలకు వెళ్లిపోయిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గ్రామస్తులు పరుగున వచ్చి మంటలను అదుపు చేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పార్వతీపురంటౌన్: చికిత్స పొందుతున్న ఓ మహిళ మృతి చెందింది. మక్కువ మండలం వెంకటబైరిపురం గ్రామానికి చెందిన ఎర్ర మహాలక్ష్మి (65) ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకోవడంతో శనివారం అర్ధరాత్రి గాయపడిన విషయం తెలిసిందే. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను పార్వతీపురం ఏరియా ఆస్పత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే పరిస్థితి విషమంగా మారడంతో సోమవారం మృతి చెందింది. అవుట్‌పోస్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినతులు పూర్తిస్థాయిలో పరిష్కరించండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబునాయుడు



హాజరైన కలెక్టర్, ఇతర అధికారులు

విజయనగరం గంటస్తంభం: ప్రజలు తెలియజేసిన వినతులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం అమరావతి నుంచి 5వ విడత జన్మభూమి నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు , రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 నుంచి 4 లక్షల మందికి పెన్షన్లు..1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. అలాగే చంద్రన్నబీమా కింద రూ. 80 కోట్ల పరిహారం అందజేయాల్సి ఉందని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.1000 కోట్ల బ్యాంకు లింకేజీ కల్పిస్తామని చెప్పారు. 19 లక్షల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఆర్థిక , ఆర్థికేతర వినతులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారని ఈ సందర్భంగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఆర్థికేతర వినతులు 10,721, ఆర్థికపరమైన వినతులు 26,644 ఉన్నాయని వివరించారు. రెండు రోజుల్లో మొత్తం వినతులను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జేసీ–2 కె.నాగేశ్వరరావు, డీఆర్‌ఓ ఆర్ఎస్ రాజ్‌కుమార్, ఎస్‌డీసీ ఆర్.శ్రీలత, ఆర్‌డీఓ జె.వి.మురళి, జిల్లా పరిషత్ సీఈఓ టి.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జేడీ లీలావతి, డీఆర్‌డీఏ పీడీ సుబ్బారావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు కె.సునీల్‌రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న లారీ

- ఆరుగురికి గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు

పూసపాటిరేగ: మండల కేంద్ర సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. తిప్పలవలస నుంచి పూసపాటిరేగ వైపు వస్తున్న బస్సు బలభద్రుని మిల్లు వద్ద మలుపు తిరుగుతుండగా, శ్రీకాకుళం నుంచి విశాఖవైపు వెళ్తున్న లారీ వెనుకవైపు నుంచి బలంగా ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న కండక్టర్ లావణ్యతో పాటు రోడ్డు పక్కన వెళ్తున్న గొలపేటకు చెందిన గడిదేశి అశిరోడు, గడిదేశి సూరమ్మ, గడిదేశి రమాదేవి, రాములు, పూసపాటిరేగకు చెందిన త్రినాథ గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే సుందరపేట సీహెచ్‌సీకి తరలించారు. పూసపాటిరేగ ఎస్సై జి.కళాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన అశిరోడు, రమాదేవి, సూరమ్మ



త్రినాథ



గాయపడిన కండక్టర్ లావణ్య

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...
SAKSHI

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

విజయనగరం రైల్వే స్టేషన్ గుండా ప్రయాణించు అప్ రైళ్ల వివరాలు

రైలు నెం.	రైలుపేరు	రాకః	పోకః
12843	పూరి –అహ్మదాబాద్, బుధ,శుక్ర,శని,ఆది	00.15	00.40
18645	హౌరా–హైదరాబాద్, ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్	02.35	02.40
18447	భువనేశ్వర్– జగదల్‌పూర్ ఎక్స్‌ప్రెస్	02.15	02.40
18517	కోర్బా–విశాఖపట్నం, రోజూ,	05–35	05–40
13351	దన్‌బాద్–అలప్పీ, బోకారో ఎక్స్‌ప్రెస్, రోజూ	07–35	07–40
12889	టాటా–యశ్వంత్‌పూర్, సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్, శనివారం	08.25	08.30
12835	హటియా –యశ్వంత్‌పూర్, సూపర్‌ఫాస్టు, బుధ,సోమ,	08.25	08.30
12863	హౌరా–యశ్వంత్‌పూర్, సూపర్‌ఫాస్టు, (వయాతిరుపతి) రోజూ	09.10	09.15
18463	భువనేశ్వర్–బెంగుళూర్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్,	11.25	11.30
18047	హౌరా–వాస్కోడిగామా, మంగళ,బుధ,శుక్ర, ఆది	11.35	11.37
12254	బగల్‌పూర్–యశ్వంత్‌పూర్ గురు	11–35	11–37
12839	హౌరా– చెన్నై, సూపర్‌ఫాస్టు మేల్, రోజూ ,	12.40	12–45
18411	భువనేశ్వర్–విశాఖపట్నం, ఇంటర్‌సిటీ,	13.40	13.45
22644	పాట్నా– ఎర్నాకులాం, ఎక్స్‌ప్రెస్,శుక్ర, శని	12.55	13.00
12845	భువనేశ్వర్–యశ్వంత్‌పూర్, సూపర్‌ఫాస్ట్, ఆది,	13.00	13.05
15228	ముజాఫర్‌పూర్– యశ్వంత్‌పూర్, ఎక్స్‌ప్రెస్,మంగళ	12.55	13.00
12660	షాలీమార్–నాగర్‌కొయిల్, సూపర్‌ఫాస్ట్,ఎక్స్‌ప్రెస్,గురు	12.55	13.00
12516	గౌహతి– తిరువనంతపురం, సూపర్‌ఫాస్ట్,ఎక్స్‌ప్రెస్, గురు	13.55	14.00
12508	గౌహతి–ఎర్నాకలం, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, శని,	13.55	14.00
12510	గౌహతి–బెంగుళూరు, సూపర్‌ఫాస్ట్, సోమ, మంగళ, బుధ	13.55	14.00
12514	గౌహతి–సికింద్రాబాదు, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, శుక్ర	13.55	14.00
15902	న్యూడిబ్రిఘర్– బెంగుళూరు	13.55	14.00
17015	భువనేశ్వర్–సికింద్రాబాదు,విశాఖ ఎక్స్‌ప్రెస్,రోజు	14.45	14.50
18401	పూరి– ఓఖా ద్వారకా ఎక్స్‌ప్రెస్, ఆదివారం	15.50	15.55
12808	నిజాముద్దీన్–విశాఖపట్నం, సమతా,సోమ,గురు తప్ప	17.00	17.05
18496	భువనేశ్వర్ –రామేశ్వరమ్, ఎక్స్‌ప్రెస్, శుక్ర	17.35	17.40
18309	సంబల్‌పూర్– నిజాంబాద్, ఆది,సోమ, శుక్ర	17.15	17.20
12898	భువనేశ్వర్ –పాండిచ్చేరీ, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, మంగళ	17.35	17.40
12830	భువనేశ్వర్–చెన్నై, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, గురు	17.35	17.40
12703	హౌరా– సికింద్రాబాదు, ఫలక్‌నామా సూపర్‌ఫాస్ట్, రోజు	20.00	20.05
17479	పూరి– తిరుపతి, ఎక్స్‌ప్రెస్, సోమ, బుధ, గురు, శుక్ర, ఆది	21.30	21.35
17481	బిలాస్‌పూర్– తిరుపతి మంగళ, శని	21.30	21.35
11020	భువనేశ్వర్– ముంబాయి	21.10	21.15

ప్యాసింజర్ అప్ ట్రైన్స్ వివరాలు

57272	రాయగడ – విజయవాడ	0 6.25	06.30
58503	రాయగడ –విశాఖపట్టణం	07.50	07.55
58525	పలాస – విశాఖపట్టణం	01.25	01.30
58529	దుర్గ – విశాఖ	10.05	10.15
67293	పలాస –విశాఖ (మెమూ)	03.40	03.45
58537	కోరాపుట్ – విశాఖ	01.10	01.15
58527	రాయపూర్ – విశాఖ	07.15	07.25
67291	విజయనగరం – విశాఖ		06.15
78533	పలాస – విజయనగరం		07.45
78531–	విజయనగరం – విశాఖ		08–15
58505–	గుణుపూర్ – విశాఖ	17.55	18–00

డౌన్ ట్రైన్స్ వివరాలు

58506	విశాఖ – గుణుపూర్	06–52	06–57
58538	విశాఖ–కోరాపుట్	08.15	08.20
67294	విశాఖ–పలాస మెమూ	09.20	09.25
57271	విజయవాడ – రాయగడ	11.05	11.10
58526	విశాఖ –పలాస –	13–20	13.25
58504	విశాఖ –రాయగడ	18–20	18–25
67292	విశాఖ – విజయనగరం	19–20	......
78532	విశాఖ – విజయనగరం	20.00	......
78534	విజయనగరం –పలాస	20.30	
58530	విశాఖ – దుర్గ్	23–15	23–30
58528	విశాఖ– రాయపూర్	04.25	04.40

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజూ వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి.

- నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
27.5°	18.8°

నేడు : ఈదురు గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం హాయిగా, మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలం గా ఉండవచ్చు. గరిష్టం 27డి. కనిష్టం: 18డి.

రేపు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృ తమై ఉదయం వెలుగు తక్కువగా మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 28 డి. కనిష్టం: 17డి.

గురువారం: సన్నగా మంచు కురవొచ్చు ఎండ తీవ్రత ఉండి, ఉదయం చలిగా, మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం:16డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	08922-221234
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయోగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 98	రూ. 166	రూ. 176

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	370–00
విజయనగరం	374–00
శ్రీకాకుళం	374–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24సి. 10గ్రా)	30,650
బంగారం (22సి. 10గ్రా)	28,100
వెండి కిలో	41,500

'పానుగంటి' అభినవ కాళిదాసు

● తెలుగు భాషా పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడు క్రొవ్విడి

విజయనగరం మున్సిపాలిటీ: ప్రముఖ సాహితీవేత్త పానుగంటి లక్ష్మీనరసింహారావు ఆంధ్రా ఎడిషన్, అభినవ కాళిదాసు అని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఉపాధ్యక్షుడు క్రొవ్విడి శారదాప్రసాద్ అన్నారు. పానుగంటి వర్ధంతిని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పానుగంటి సారంగధర చరిత్ర, కల్యాణ రాఘవం, కంఠాభరణం, విప్రనారాయణ చరిత్ర వంటి గొప్ప రచనలు చేశారన్నారు. నేటి యువతరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు జనవిజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఎస్ వెంకటరావు, తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎలియన్స్ వనితా క్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్ ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్

ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




హెచ్‌బీవో

ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



మా మూవీస్

ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



మూవీస్ నౌ

ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



స్టార్ మూవీస్

ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



జీ సినిమా

ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

మున్సిపాలిటీలో ఆరు రోజులే

- నేటి నుంచి జన్మభూమి–మా ఊరు గ్రామ సభలు
- ప్రతి రోజూ ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం
- నాలుగు ప్రత్యేక బృందాలను నియమించిన కమిషనర్ రవీంద్ర



విజయనగరం మున్సిపల్ కార్యాలయం

విజయనగరం మున్సిపాలిటీ:

'జన్మభూమి – మా ఊరు' కార్యక్రమ నిర్వహణకు మున్సిపల్ యంత్రాంగం సన్నద్ధమైంది. శనివారం నుంచి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమాన్ని 40 వార్డుల్లో నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించారు. ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు 11 రోజుల పాటు జన్మభూమి సభలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించగా... విజయనగరం మున్సిపాలిటీలో ఆరు రోజుల వ్యవధిలోనే కార్యక్రమాన్ని ముగించేలా షెడ్యూల్ రూపొందించడం గమనార్హం. 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రోజుకు 8 వార్డుల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనుండగా... 6, 8 తేదీల్లో రోజుకు నాలుగు వార్డుల్లో జన్మభూమి సభలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు అలాగే మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వార్డుల వారీగా ఈ కార్యక్రమాలు జరుగుతాయి. 2న ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు 1, 15, 21, 31 వార్డుల్లో ... మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు 2, 11, 22, 32 వార్డుల్లో జన్మభూమి సభలు జరగనున్నాయి. ఆయా వార్డుల్లో జరిగే కార్యక్రమాల నిర్వహణకు నలుగురు ప్రత్యేక అధికారులు నియమించారు. కార్యక్రమాల్లో భాగంగా సంక్షేమ పథకాల అమలుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో పాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ఈ కార్యక్రమాలను ప్రతి రోజూ మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, అసిస్టెంట్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి పర్యవేక్షించనున్నారు.

కానరాని చర్యలు?

టీడీపీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ తప్ప పరిష్కార చర్యలు కానరావడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు గత నాలుగు విడతల్లో జరిగిన కార్యక్రమాల్లో వెల్లువెత్తిన దరఖాస్తులే తార్కాణంగా నిలుస్తున్నాయి. సభల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారే తప్ప పరిష్కరించడం లేదని లబ్ధిదారులు చెబుతుండగా.. అన్ని దరఖాస్తులూ పరిష్కరించినట్లు అధికారులు చెబుతుండడం విశేషం. పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తే ప్రతి ఏడాదీ వేల సంఖ్యలో దరఖాస్తులు ఎందుకు వస్తాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

వచ్చిన దరఖాస్తుల వివరాలు

- 2014 అక్టోబర్ 2 నుంచి నిర్వహించిన మొదటి విడత జన్మభూమి కార్యక్రమంలో పింఛన్ల కోసం 747 , రేషన్‌కార్డులకు 7668, హౌసింగ్‌కు 9444, వ్యక్తిగత మరుగుదొడ్లకు 2490, ఇతర సమస్యలపై 20,796 దరఖాస్తులు అందాయి.
- 2015 జూన్ 3 నుంచి 7 వరకు నిర్వహించిన రెండో విడత కార్యక్రమంలో పింఛన్ల కోసం 1133, రేషన్ కార్డులకు 1617, హౌసింగ్‌కు 3191, మరుగుదొడ్లకు 71 దరఖాస్తులు వచ్చాయి.
- 2016 ఐదు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో పట్టణ ప్రజల్లో అత్యధికంగా ఇళ్ల నిర్మాణాల కోసం 5,392 మంది దరఖాస్తు చేసుకున్నారు. తర్వాత స్థానంలో రేషన్‌కార్డుల కోసం 2977, పింఛన్లకు 1801, వ్యక్తిగత మరుగుదొడ్లకు 30, ఇతర నిర్మాణాలకు 30, స్థానిక సమస్యలపై 71 దరఖాస్తులు వచ్చాయి.
- 2017లో మొత్తం 40 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా 6020 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో రేషన్‌కార్డులకు 1959, పింఛన్లకు 1136, ఇళ్లకు 2480, ఇతర పథకాలకు 445 దరఖాస్తులు అధికారులకు అందాయి. ఈ ఏడాదిలో నిర్వహించనున్న జన్మభూమి సభల్లో ఎన్ని దరఖాస్తులు వస్తాయో వేచి చూడాలి మరి.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు


అమ్మవారిని దర్శిస్తున్న భక్తులు

విజయనగరం టౌన్: నూతన సంవత్సర వేడుకలను పట్టణవాసులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి ఆలయంలో వేకువజాము నుంచే భక్తులు బారులుతీరారు. ఈ సందర్భంగా అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు చేపట్టారు. స్థానిక మూడు కోవెళ్లలో మహాశివునికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. అదేవిధంగా పూల్‌భాగ్ వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం, రింగురోడ్డులో ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, జ్ఞాన సరస్వతీ ఆలయాలకు భక్తులు పోటెత్తారు.

'వలసలు నివారించాలి'


భీశెట్టికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రైతులు

విజయనగరం పూల్‌భాగ్: నూతన సంవత్సరంలో వలసలు నివారించేలా పాలకులు, అధికారులు కృషి చేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ కోరారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భీశెట్టిని అభినందించడానికి పలువురు రైతు నాయకులు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెందారు. కొత్త సంవత్సరంలోనైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాగభూషణం, అప్పారావు, కె నాగేశ్వరరావు, గోవింద, సత్యం, రాజారావు, శ్రీను, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

విజయనగరం టౌన్: పట్టణంలోని ఎస్‌వీఎస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు స్థానిక బ్యాంక్ కాలనీకి చెందిన ప్రవీణ్‌బాబు అతని సోదరురు కిరణ్‌బాబు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పండ్లు..

విజయనగరం అర్బన్: పట్టణంలో శ్రీ ఆదిత్య స్కూల్ విద్యార్థులు సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులు, ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ధాతృత్వం అలవర్చాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కరస్పాండెంట్ ఎ. ఉమానాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో జన్మభూమి నేడు

విజయనగరం రూరల్: మండల పరిధిలోని రెండు గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతి నిధులు సభల్లో పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేసుకోవాలని పేర్కొన్నారు.కొండకరకాం, నారాయణపురంలో గ్రామాల్లో జరగనున్న సభలకు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

శుభాకాంక్షల వెల్లువ


యువ నాయకులు విక్రమ్, విజయ్‌లకు కేక్ తినిపిస్తున్న బొత్స సత్యనారాయణ


అభిమానులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలువురు రాజకీయ నాయకుల ఇళ్లు కార్యకర్తలు, అభిమానులు, అధికారులతో సందడిగా మారాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు బొత్స సత్యనారాయణ, కోలగట్ల వీరభద్రస్వామి తమ స్వగృహాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ చేసి అందిరికీ పంచి పెట్టారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.

9951602843

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1529]

■బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940 [C-885023]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

బంగారం కొనబడును.

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

XEROX

■ న్యూయర్ స్పెషల్ ఆఫర్ : A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666. [V- 5439]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

Wanted

■Govt(R)గల Apexసంస్థలో VZM, బొబ్బిలి కొత్తవలసలో ప్రారంభించిన బ్రాంచ్‌లలో పర్మినెంట్ జాబ్స్ స్త్రీ/పులు కావలెను. Q:10th ఆపైన P/F జీ: 6 వేలు to 17 వేలు+రూంఫ్రీ. 9573688012 [S - 614916]

■ ఉద్యోగమేళా! IRPM Govt.(R)కంపెనీ విజయనగరంలో పనిచేయుటకు10th,ఇంటర్ చదివిన స్త్రీ/ పు కావలెను. శిక్షణలో 5500 +ఫ్రీ రూం తర్వాత 10వేలు ఆపైన. 9849553548. [T-881993]

■ప్రముఖ DK కం॥ నందు (15-20,000) 27 సం॥లోపు MCA, MBA, M.Tech,B.Tech, Dip. ITI, Inter, 10th పూర్తి చేసిన యువకులు పర్మినెంట్‌గా కావలెను. ఫోన్ : 0891-6569111, 83416 47245 [V- 607]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

మీ చిన్నారుల జన్మదినోత్సవ శుభాకాంక్షలు సాక్షి ద్వారా తెలియజేయండి.
నమూన ప్రకటన
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
నాన్న:
అమ్మ:
3.5cm x 5cm
మరిన్ని వివరములకు మీ దగ్గరలోవున్న సాక్షి ప్రతినిధిని సంప్రదించండి
రూ. 600/-
9705444189
9705444190, 9010133309

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Now you can also book Classifieds online
www.sakshi.com
సాక్షి క్లాసిఫైడ్స్

పాడి-పంట

పూతతోనే దిగుబడి బాగు

- తేనె మంచు పురుగు నివారణతో పూత ఆశాజనకం
- ఉద్యానవన శాఖాధికారిణి దీప్తి

వేపాడ: మామిడి పూత బాగుంటే దిగుబడి ఆశాజనకంగా ఉంటుంది. పూత బయటకు రావాలన్నా.. పూతను తేనేమంచు పురుగు ముప్పు నుంచి కాపాడాలన్నా తగిన యాజమాన్య పద్ధతులు పాటించాల్సిందేనని కొత్తవలస ఇన్‌చార్జి ఉద్యానవన శాఖా ధికారి దీప్తి అన్నారు. పూతను కాపాడుకునేందుకు రైతులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. ఆమె మాటల్లోనే... మామిడి పూత డిసెంబర్ నాటికి పూర్తిగా రావాలి. పూత పూయని చెట్లపై ప్రత్యేక దృష్టిసారించాలి. పూతపూయని చెట్లుకు మల్టికే లేదా పోటాషియం సల్ఫేట్ 10 గ్రాముల మందు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. దీనివల్ల లోపల దాగివున్న పువ్వు బయటకు వస్తుంది.



పూతకురాని మామిడి చెట్లు



పూతతో ఉన్న మామిడి చెట్లు

తేనె మంచు పురుగు నివారించాలంటే...

తేనేమంచు పురుగు మామిడికి తప్ప వేరే వాటిని ఆశించదు. తేనేమంచు యాక్టివ్‌గా ఉండటంతో పాటు మామిడి కాయలు సీజన్ పూర్తికాగానే పురుగు చెట్టు బెరడు, ఎండిపోయిన కొమ్మలు, గుబురుగా వున్న కొమ్మల్లో దాగి ఉంటుంది. అందుకే సీజన్ పూర్తికాగానే గుబురుకొమ్మలను, ఎండిన కొమ్మలను తొలగించి బాగా గాలి తగిలే లాగా మొక్కలను ఉంచాలి. తేనెమంచు పురుగువల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ముందుగా సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కాండం, బెరడు బాగా తడిచేలా రోగార్ 2 ఎం.ఎల్ లేదా ఇమిడఢా 0.5 ఎంఎల్ లేదా ఫిప్రోనిల్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఒకసారి పిచికారీ చేసిన నివారణ మందును మలి విడతలో పిచికారీ చేయరాదు. జనవరిలో తేనే మంచు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఉష్ణోగ్రత తగ్గే కొద్దీ పురుగు ఉద్ధృతి ఎక్కువగా వుంటుంది. తోటల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. జనవరి మొదటివారం నుంచి తేనేమంచు ఆశించకుండా 5.మి.లీ వేపనూనె లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. తేనే మంచు పురుగులు ఒక కొమ్మ లేదా పూతకు ఐదు కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే మందు పిచికారీ చేయాలి. 50 శాతం కన్నా ఎక్కువ పూత వచ్చినప్పుడు పిచికారీ చేయరాదు. ఎందుకంటే పురుగుల మందు ప్రభావం ఫలదీకరణకు సహాయపడే తేనేటీగల కార్యాచరణను దెబ్బతీసి దిగుబడులు తగ్గే అవకాశముందన్నారు.

చినమేరంగిలో కొత్త సంవత్సర సందడి

- కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, వైఎస్సార్ సీపీ అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజుకు అభినందనల వెల్లువ

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి గ్రామంలో సోమవారం నూతన సంవత్సర సందడి నెలకొంది. గ్రామంలోని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్ సీపీ అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు దంపతులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులిద్దరూ నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. కొత్తసంవత్సరం అందరికీ కలిసిరావాలని ఆకాంక్షించారు. కార్యకర్తల సంక్షేమానికి పాటుపడతామన్నారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాలకు చెందిన అధికారులు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు మూడడ్ల గౌరీశంకరరావు, కె.ధీనమయ్య, ఇంటి కొప్పుల గౌరీశంకరరావు, ద్వారపురెడ్డి జనార్ధన నాయుడు, ఉరిటి రామరావు, కురుపాం ఎంపీపీ ఆనిమి ఇందిరాకుమారి, నాయకులు లోలుగు నారాయణరావు, గూనగంజి చంద్రయ్య, తాడేల మన్మథరావు, తిరుపతినాయుడు, టొంప లక్ష్మణయాదవ్, మరడాన కిశోర్, బోను శివున్నాయుడు, నరాల షన్ముఖరావు, మరడాన ధనుంజయనాయుడు, అల్లు సురేష్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, మాజీ ఎమ్మెల్యే వి.టి.జనార్దన్ థాట్రాజ్, బీజేపీ ఇన్‌చార్జి నిమ్మక జయరాజ్‌కు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



పుష్పశ్రీవాణికి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న ఎంపీపీ ఆనిమి ఇందిరాకుమారి, మండల నాయకులు

పరీక్షిత్‌రాజుకు శుభాకాంక్షల వెల్లువ

మండలంలోని చినమేరంగిలో అరకు పార్లమెంటరీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజుకు వైఎస్సార్ సీపీ పార్వతీపురం ఇన్‌చార్జి జమ్మాన ప్రసన్నకుమార్, ముఖ్యనాయకులు గర్భాపు ఉదయబాను, అలజంగి భాస్కరరావులు సోమవారం బొకేతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర వేడుకల్లో రాష్ట్ర మంత్రి రంగారావు, టీడీపీ నేతలు

విజయనగరం రూరల్: నూతన సంవత్సర వేడుకలు టీడీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర భూగర్భ గనుల శాఖామంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు పాల్గొని నూతన సంవత్సర కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జెడ్పీ అతిథి గృహంలో...

స్థానిక జెడ్పీ అతిథి గృహంలో జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ స్వాతిరాణి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సాగాయి. స్వాతిరాణితో పాటు రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షురాలు శోభా హైమావతి, గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

- డీసీసీ అధ్యక్షుడు ఆదిరాజు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఆదిరాజు

విజయనగరం ఫోర్ట్: నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని డీసీసీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు ఆకాక్షించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయంలో సోమవారం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. నూతన సంవత్సరంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాక్షేత్రంలో పోరాటం సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొంగా భానుమూర్తి, డోల శ్రీనివాసరావు, పతివాడ రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా ప్రజలకు శుభం కలగాలి

జిల్లా ప్రజలకు నూతన సంవత్సరంలో శుభం కలగాలని జెడ్పీ చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి ఆకాంక్షించారు. తన నివాసంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ భర్త గుల్లిపల్లి గణేష్, శోభహైమావతి పాల్గొన్నారు.

ట్రక్‌షీట్లతో టక్కరి మోసాలు..

- తక్కువ దిగుబడి ఉన్నా ఎక్కువగా చూపిస్తూ నమోదు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న వ్యవహారం
- పర్యవేక్షించని అధికారులు

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత నిర్వాహకులు బస్తాల లెక్కను ట్రక్ షీట్లలో నమోదు చేసి మిల్లులకు పంపిస్తారు. మిల్లులకు ఆ ధాన్యం చేరిన తరువాత ట్రక్‌షీట్లను చూసుకుని అక్కడి నిర్వాహకులు వివరాలను ప్రభుత్వానికి పంపిస్తారు. కానీ ఈ వ్యవహారంలో అవకతవకలు జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు, మిల్లులు కలిసి రైతుల పేరిట దోచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ
విజయనగరం
ధాన్యం సాగు ధృవీకరణ పత్రము
ORIGINAL
KMS
079310
webland
e-panta online websities

వీఆర్‌ఓలు ఇచ్చే సాగుధ్రువీకరణ పత్రం

బలిజిపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్రక్‌షీట్ల పర్వంలో నిలువుదోపిడి కనిపిస్తోంది. రైతుపేరున ఉన్న భూమికి పండిన పంటకు దిగుబడి తక్కువ వచ్చినా ట్రక్‌షీట్లలో వేసే ధాన్యం బస్తాల అంకెలు భారీగా కనిపిస్తున్నాయి. రెవెన్యూ, వ్యవసాయ శాఖల అంచనా ప్రకారం ఎకరాకు సరాసరిన 18 బస్తాల దిగుబడి కనిపిస్తుంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల వారు ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చినట్టు ట్రక్‌షీట్లలో చూపుతున్నారు. దీనిని బట్టి కేంద్రాలవారి మాయాజాలం ఏ విధంగా ఉందో అర్థం అవుతోంది. ఈ విధంగా చూపించడం వల్ల మిల్లులకు తరలే ధాన్యాలలో తేడాలు కనిపించే అవకాశాలున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ లెక్కన మిల్లుల వద్దకు చేరేవి తక్కువ ధాన్యాలు అయినా ట్రక్‌షీట్ల బట్టి ఎక్కువ ధాన్యాలు చేరినట్టు చూపించి దానికి తగిన డబ్బులు జమ అయ్యే అవకాశాలున్నాయని పలువురు భావిస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లపై అధికారుల పర్యవేక్షణ కరువయ్యింది. దీంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. 40 కిలోల బస్తాకు 41 కిలోల 200 గ్రాములు తూకం వేయడం, దళారుల జోక్యంతో నేరుగా మిల్లులకు వెళ్లడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రైతుకు సరాసరిన ఎకరాకు 18 బస్తాల వరకు దిగుబడి వస్తుండగా ఎకరాకు 30 బస్తాల దిగుబడి వచ్చినట్టు అందుకు తగిన విధంగా కేంద్రాల వారు ట్రక్ షీట్లు రాయడం అక్రమాలకు నిదర్శనాలుగా ఉన్నాయి. అందుకు తార్కాణంగా ట్రక్‌షీట్లను పరిశీలిస్తే విషయాలు బట్టబయలవుతున్నాయి. మిర్తివలస గ్రామానికి చెందిన జి.అప్పయ్యకు 2.29ఎకరాల విస్తీర్ణం ఉండగా దానికి 40కిలోల బస్తాలు 160 పండినట్టు ట్రక్‌షీట్ కనిపిస్తోంది. ఇటువంటివి చాలావరకు కనిపిస్తున్నాయి.

సాగు విస్తీర్ణంలో రైతు తినడానికి అనుకూలంగా ఉండే పంటను వేసింది సుమారు 500 హెక్టార్లు. దీని ప్రకారం 45,000 బస్తాలు రైతుల వద్ద ఉండే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికీ మిల్లులకు చేరినవి, కేంద్రాలు ప్రారంభం కాకముందు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లినవి, రైతులు తిండికి ఉంచుకున్నవి కలిపి పండిన పంటకు సరిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ లెక్కన చూస్తే ఇంకా మిల్లులకు ధాన్యాలు తరలివెళ్లే అవకాశాలు లేవు. కానీ అందుకు విరుద్ధంగా తరలుతున్నాయి. ఆశించిన దిగుబడి రాకపోయినా కేంద్రాల వద్ద నుంచి కొనుగోళ్లు చేసే ధాన్యాల సంఖ్య ఎలా కనిపిస్తోందన్నది ప్రశ్నార్థకమే... దీనిపై అధికారులకు కొంతమేర కమిషన్లు అందుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్లాస్టిక్ సంచులలో ధాన్యం తరలుతున్నా పట్టించుకోకపోవడం, అధికారులు మిల్లుల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేయకపోవడం వంటి పరిణామాలు విమర్శలకు బలమిస్తున్నాయి.


Farmer Paddy Purchase Voucher
-: Farmer Copy :-
Date: 23-DEC-2017 Voucher No: 00145
FPC Center Name (Code) :Balijipeta (102091401)
Farmer Name:APPAYYA GANDABONI
Father/Husband Name :Lachayya
Village :MIRTHIVALASA
Aadhaar No. :[illegible]
Land Details :VRO 2.29 (in acers)
Procured till date:64 (in Qtls)
Paddy Procured Details :
No.of Bags : 160(40 Kg)
Net Weight : 64 Quintals
MSP Rate Per Quintal : Rs 1550 /-
Total Amount to be Paid : 99200
FAQ Details :

S.No	%	S.No
1	0.1	4
2	0	5
3	2	6

ఎకరాకు 30బస్తాల వంతున వేసిన ట్రక్‌షీట్

అంచనాలు.. వాస్తవాలు..

- మండలంలో సాగువిస్తీర్ణం 6,100హెక్టార్లు.. దీనిలో ఎదలు 710 హెక్టార్లు, ఉభాలు 5,390 హెక్టార్లు.
- ఎకరాకు సరాసరి దిగుబడి 18 బస్తాలు(80కిలోలవి) అంచనా.. అంటే 40 కిలోల బస్తాలు సుమారు 5లక్షల 49వేలు దిగుబడి వచ్చే అవకాశాలు
- మండలంలో కొనుగోలు కేంద్రాలు 10
- ఇప్పటికి ధాన్యాలు విక్రయించిన రైతులు 1,168 మంది
- కేంద్రాల ద్వారా మిల్లులకు చేరే ధాన్యాలు 40 కిలోల బస్తాలు 3,35,216.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి ముందు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లే పంట సుమారు 30 శాతం ఉంటుందని అంచనా. అంటే 40 కిలోల బస్తాలు సుమారు 1.65 లక్షల బయటకు తరలినట్టు అంచనా.

ధాన్యం అమ్మి జిరాక్స్ కాపీలు ఇచ్చేస్తున్నాం..

దళారులకు ధాన్యాలు విక్రయించేస్తున్నాం. వారిచేతికి పాస్‌పుస్తకం, వన్‌బీల జిరాక్స్ కాపీలు ఇచ్చేస్తున్నాం. వారు ఎన్ని ధాన్యాం బస్తాలకు ట్రక్‌షీట్ పెడుతున్నారో తెలియటం లేదు. డబ్బులు పడినపుడు మావద్దకు వచ్చి మాచేత డబ్బులు విత్‌డ్రా చేయించి మా ధాన్యానికి సరిపడా డబ్బులు మాకు ఇచ్చి మిగిలినవి పట్టుకుపోతున్నారు.

అప్పలస్వామి, రైతు, బలిజిపేట

అలా చేయడం తప్పే..

తక్కువ పండిన పంటకు ఎక్కువ పండినట్టు ట్రక్‌షీట్లు కొట్టడం ఆ ప్రకారం ధాన్యం తరలించడం తప్పే. అటువంటివి జరిగినట్టు మాదృష్టికి రాలేదు. వస్తే అటువంటిని పరిశీలిస్తాం. కేంద్రాలవారు ఆ విధంగా కొట్టినట్టు ఫిర్యాదులు లేవు. మీరు ప్రశ్నించారు కనుక ఎక్కడ జరిగాయో తెలియపరిస్తే పరిశీలిస్తాం.

రాజేంద్ర, సీఎస్‌డీటీ, బలిజిపేట

లారీ బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలు

బొబ్బిలి టౌన్: మద్యం సేవించి లారీ నడపడంతో బోల్తా పడి డ్రైవర్‌కు గాయలయ్యాయి. పట్టణంలోని దావాల వీధికి చెందిన అడపా గోపి గ్రోత్‌సెంటర్‌లోని విన్‌సన్ కంపెనీనుంచి పేపర్ లోడ్‌ను తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి తీసుకెళ్లేందుకు సోమవారం ఉదయం బయలుదేరాడు. అయితే ాలారీని వెంటనే తీసుకువెళ్లకుండా మద్యం సేవించిన చాలా సేపటి తరువాత బయలు దేరాడు. దీంతో గొర్లె సీతారాంపురం వద్దకు వచ్చే సరికి లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై ఎస్ అమ్మినాయుడు సంఘటనా స్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు ప్రారంభించారు. క్షతగాత్రుడ్ని 108లో సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు.

నంబరు ప్లేట్లపై నంబర్లే ఉండాలి

విజయనగరం ఫోర్ట్: వాహనాల నంబరు ప్లేట్లపై రిజిస్ట్రేషన్ నెంబర్లు తప్ప, మరి ఇతర పేర్లు గాని, బొమ్మలు గాని ఉండరాదని ఉప రవాణ కమిషనర్ భువనగిరి కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రవాణశాఖ, పోలీస్‌శాఖ సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నామని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే అపరాధ రుసుం వసూలు చేస్తామని చెప్పారు.

చక్కటి పోలీస్‌గా పేరు సంపాదించాలి

- పీటీసీ ప్రిన్సిపల్ రాజశిఖామణి

విజయనగరం టౌన్: పోలీస్ శిక్షణలో ఉన్న అభ్యర్థులందరూ భవిష్యత్తులో మంచి పోలీస్ అధికారులుగా పేరుప్రఖ్యాతులు సంపాదించుకోవాలని పీటీసీ ప్రిన్సిపల్ కె.రాజశిఖామణి సూచించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పీటీసీలో 620 మంది శిక్షణార్థులతో కేక్ కట్ చేశారు. అనంతరం పరేడ్ మైదానంలో శిక్షణార్థులకు కరచాలనం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త విజయాలతో నూతనోత్సాహంతో ఏడాదంతా గడపాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.మెహర్‌బాబు, డీఎస్పీలు ఎమ్.నరసింహారావు, బీఏ.పవన్ కుమార్, సీఐలు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండొందల మంది విద్యార్థులకు కంటి సమస్య

- సురేష్ పాఠశాలలో చోటుచేసుకున్న ఘటన
- నూతన సంవత్సర ఉత్సవాల్లో హైఓల్టేజీ లైట్లే కారణం

పార్వతీపురం: పార్వతీపురం మండలంలోని వైకేం శివారున ఉన్న సురేష్ పాఠశాలలో 200 మంది విద్యార్థులకు కంటి సమస్యలు తలెత్తాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి పాఠశాలలో డీజే సౌండ్ సిస్టం, హైఓల్టేజీ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. రాత్రి ఒంటిగంట వరకు డాన్సులు చేశారు. చల్లని మంచులో విద్యార్థులు అర్ధరాత్రి వరకు ఉండి ఆ సమయంలో కేక్‌లు తిని వేడుక చేసుకున్నారు. అయితే వెలుతురు కోసం ఏర్పాటు చేసిన హైఓల్టేజ్ విద్యుత్ లైట్లల్లో ఒక లైటు అద్దం పగిలి ఉండడంతో అందులోంచి వచ్చిన వేడి, రేడియేషన్ కారణంగా విద్యార్థులకు కంటి సమస్యలు ఏర్పడ్డాయి. సోమవారం ఉదయం అయ్యేసరికి సుమారు 200 మంది విద్యార్థులకు కంటి మంట, తీవ్ర దురద, పరిసరాల్లో ఉన్న వస్తువులను చూడలేకపోవడం వంటి సమస్య మొదలైంది. దీంతో వారు పాఠశాల యాజమాన్యం దృషికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లినా ఎవరూ పట్టించుకోలేదు. వీరిలో ఐదుగురు విద్యార్థులకు సమస్య తీవ్రం అనిపించడంతో వారు ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఆర్డీఓ సుదర్శన దొర వెంటనే పట్టణంలోని పలువురు వైద్యులను తీసుకుని పాఠశాలకు వెళ్లి అక్కడ విద్యార్థులకు కంటి పరీక్షలు చేయడంతో పాటుగా


విద్యార్థుల కంటి సమస్యలపై ఆరా తీస్తున్న ఆర్డీఓ సుదర్శనదొర

వారికి కంటి మంటలు తగ్గడానికి కళ్లలో ఐ డ్రాప్సు వేశారు. అధిక లైటింగ్ కారణంగా విద్యార్థులకు కంటి మంటలు వచ్చినట్టు వైద్యులు తెలిపారు.

ఆర్డీఓ పరిశీలన...

పాఠశాలలో జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఆర్డీఓ బి.సుదర్శన దొర, ఎంఈఓ కృష్ణమూర్తి, సీఐ రాంబాబు పాఠశాలకు చేరుకుని జరిగిన విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. యాజమాన్యం వద్ద కూడా దర్యాప్తు జరిపి నివేదికను తయారు చేస్తున్నారు. జరిగిన సంఘటన, విద్యార్థులపై యాజమాన్యం వైఖరిని విద్యాశాఖకు, జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆర్డీఓ తెలిపారు. డీజే సౌండ్సు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని సీఐ రాంబాబు తెలిపారు.

నాణ్యమైన ప్రసారాలతో మరింత ముందుకు

- వాజీకేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు

విజయనగరం టౌన్: వాజీచానెల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చానెల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు కేబుల్ ఆపరేటర్లు, పాత్రికేయులు, మాజీ సిబ్బంది, ప్రకటనకర్తలు, పలువురు ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. వాజీచానెల్‌ను గతకొన్నేళ్లుగా ప్రేక్షకులు ఆదరిస్తున్నారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నాణ్యమైన ప్రసారాలతో దూసుకుపోతున్న వాజీకేబుల్ ఈ ఏడాది మరింత ముందుకు వెళ్లేందుకు ఆపరేటర్లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్లు మొక్కలను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆపరేటర్లు, పాల్గొన్నారు.


వాజీకేబుల్ ఎమ్.డి. శ్రీనివాసరావుకు మొక్కను బహుమతిగా అందజేస్తున్న కేబుల్ ఆపరేటర్లు, తదితరులు

దాడి ఘటనపై కేసు నమోదు

బొబ్బిలి టౌన్: పట్టణంలోని దావాల వీధిలో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే కార్యక్రమంలో రెల్లివీధికి చెందిన కొందరు యువకులు పాత బొబ్బిలికి చెందిన కరణం ఆది నారాయణపై దాడి చేశారు. సాయంత్రం ఆరు గంటల సమయంలో యువకులు నృత్యం చేస్తుండగా సైకిల్‌పై వెళ్తున్న ఆదినారాయణ దారివ్వమని కోరినపుడు చోటు చేసుకున్న ఘర్షణ దాడికి దారితీసినట్టు బాధితుడు చెప్పారు. గాయాల పాలైన ఆది నారాయణను ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇనపకుర్తికి ఉత్తమ కవితా అవార్డు

డెంకాడ: రఘుమండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఇనపకుర్తి చినసత్యనారాయణకు ఉత్తమ కవితా పురస్కారం దక్కింది. విశాఖ జిల్లా భీమునిపట్నంలోని రెయ్యి వీరాస్వామి సాహిత్య సంస్థ నిర్వహించిన కవిత పోటీల్లో చినసత్యనారాయణ రాసిన విషాద సాగర గీతంలో కవితకు పురస్కారం లభించింది. భీమునిపట్నంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో చినసత్యనారాయణ అవార్డును అందుకున్నారు.



కడదాకా నీవెంటే..





ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాలెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్దారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రల
ఎమ్మెల్యేలు నారాయణస్వామి





అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
తులు నింపాలనే లక్ష్యం
ం.

లు



తో ఎంపీ విజయసాయిరెడ్డి,
ం, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దాం



మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం టౌన్: నూతన ఏడాదిలో అందరికీ మంచి జరగాలని, పోలీస్ శాఖ నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని, సమర్థవంతంగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఎస్పీ జి.పాలరాజు ఆకాంక్షించారు. స్థానిక ఎస్పీ నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ పెట్టుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు సరిగ్గా పని చేయాలని, వృద్ధమిత్ర, మహిళా మిత్ర, దత్తత పాఠశాలల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. నేరాల సంఖ్య గతేడాది కంటే 25శాతం తగ్గిందని, ఈ ఏడాది మరింత తగ్గించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా ప్రజలంతా శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు లేకుండా జీవించేలా పోలీసులు చర్యలు చేపట్టాలని, ప్రజలు తమ వంతు సాయం అం దించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వివేక్‌యాదవ్, న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, ఓఎస్‌డీ విక్రాంత్ పాటిల్, ఏఎస్పీ అట్టాడ వెంకటరమణ, పార్వతీపురం ఏఎస్పీ ఎం.దేవికాపాటిల్, అమిత్ బర్దర్, పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ వచ్చిన రైల్‌బస్

బొబ్బిలి: తూర్పు కోస్తా రైల్వే శాఖ ఆధ్వర్యంలో నడిచే రైల్ బస్ సర్వీసులు మళ్లీ ప్రారంభమయ్యాయి. సోమవారం నుంచి ఈ రైల్‌బస్ ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ప్రతీ రోజూ ఉదయం 6.05 గంటల నుంచి రోజుకు ఐదు ట్రిప్పులు ఈ బస్ నడుస్తుందని బొబ్బిలి స్టేషన్ మాస్టర్ సుధాకర్ యాదవ్ తెలిపారు. ఉదయం 6.05 గంటలకు మళ్లీ 7.40, 10.30, మధ్యాహ్నం 3.30, సాయంత్రం 05.10 గంటలకు రైల్ బస్ నడుస్తుందన్నారు. అలాగే సాలూరు నుంచి కూడా ఐదు ట్రిప్పులు నడుస్తుందని వివరించారు. ప్రతీ వారంలో శనివారం తప్ప అన్ని రోజులు రైల్‌బస్ సర్వీసులు ఉంటాయని పేర్కొన్నారు.

మిథ్యగా ఉన్నత విద్య

- పేద విద్యార్థులకు అందనంత దూరంలో డిగ్రీ చదువులు
- కాలేజీలు లేక చదువు మధ్యలో ఆపేస్తున్న విద్యార్థులు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేని ఏకైక జిల్లా కేంద్రం విజయనగరం
- ఎన్నిక హామీని విస్మరించిన సీఎం



డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు అనువుగా ఉన్న సంస్కృత కళాశాల

విజయనగరం అర్బన్:

వెనుకబాటుతనం నుంచి జిల్లాని అభివృద్ధి దిశగా తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతాను.. ప్రత్యేకించి పేదలకు ఉన్నత విద్యను అందించేందుకు ప్రభుత్వ మెడికల్, డిగ్రీ కళాశాలలను జిల్లాకు మంజూరు చేస్తాను. ఇది ఎన్నికల ప్రచారంలో జిల్లాకు వచ్చినపుడు సీఎం చంద్రబాబు చెప్పిన మాటలు. తీరా ప్రజలు ఓటేసి గెలిపించి నాలుగేళ్లు కావస్తున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కాలం వెళ్లదీస్తోంది. మెడికల్ కాలేజీని ప్రయివేటు వారికి అప్పగించి, డిగ్రీ కాలేజీ ఊసే ఎత్తడం లేదు.

జిల్లాలో 4 డిగ్రీ కాలేజీలే..

డిగ్రీ కాలేజీల సంఖ్యలో పక్క జిల్లాలతో పోల్చి చూస్తే విజయనగరం చాలా వెనుకపడి ఉంది. విశాఖపట్నంలో 13, శ్రీకాకుళంలో 14 డిగ్రీ ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. కానీ మన జిల్లాలో ఉన్నవి కేవలం 4 మాత్రమే. జిల్లా కేంద్రంలో డిగ్రీ కాలేజీ ఒక్క విజయనగరమే. పిల్లల డిమాండ్‌కు తగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేకపోవడం వల్ల, ప్రైవేటు చదువులు కొనలేక దాదాపు 5 వేల మంది ఇంటర్ పాసైన వారు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు. ప్రతిభ ఉన్నా ఆర్థిక స్థోమత లేక నిరుద్యోగులు అవుతున్నారు. అయితే కాలేజీ ఆవశ్యకతను జిల్లా అధికారులు ఏటా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. కానీ పట్టించుకున్న పాపాన పోలేదని విద్యావేత్తలు వాపోతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కాలేజీలను సాధించుకోవాలనే ధ్యాస జిల్లా నాయకులకు లేకపోవడం వల్లే ఈ దుస్థితి అని వారు పేర్కొంటున్నారు.

5వేల మంది చదువు ఆపేస్తున్నారు..

ఏటా జిల్లా నుంచి 15వేల మంది విద్యార్థులు ఇంటర్ పాసవుతున్నారు. వారిలో ఎక్కువ మంది పేదలే. మెడికల్, ఇంజినీరింగ్ లాంటి చదువులకు వెళ్తున్నవారు సరాసరి 1500 నుంచి 2వేల లోపే ఉంటారు. మిగిలిన వారు స్థోమత లేక సాధారణ డిగ్రీ చదివేందుకే ఆసక్తి చూపుతారు. వీరందరికీ అవకాశం కల్పించాలంటే దాదాపు 14 కాలేజీలు అవసరం. కానీ 4 మాత్రమే ఉన్నాయి. 13 వేల మందిలో అప్పులు చేసి ప్రయివేటు కాలేజీలకు వెళ్తున్నవారు 6వేల మంది. మిగిలిన 7 వేల మందిలో ఎక్కువ శాతం ఇంటర్ తర్వాత చదువులు ఆపేస్తున్నారు. ప్రస్తుతం సాలూరు, గుమ్మలక్ష్మీపురం, ఎస్‌కోట, చీపురుపల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. విజయనగరం, గజపతినగరం, కొత్తవలస, గుర్ల, భోగాపురం ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలుంటే వేల సంఖ్యలో పేద విద్యార్థులు డిగ్రీ చదువుకునే అవకాశం ఉండేది.

బుట్టదాకలవుతున్న ప్రతిపాదనలు..

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు ఏళ్లుగా వెళ్తున్నాయి. స్థానిక నాయకులు ఒత్తిడి చేయని కారణంగా సర్కార్ వారు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇక్కడ ప్రత్యేకించి స్థల పరిశీలన కూడా చేయాల్సిన పని లేదు. స్థానిక ప్రభుత్వ సంస్కృత కళాశాలలో తరగతి గదులు, మౌలిక సదుపాయాలన్నీ ఉన్నాయి. సంస్కృత భాష డిగ్రీ కోర్సులతోపాటు ఇతర గ్రూపుల డిగ్రీ కోర్సులను నిర్వహించడానికి సరిపడే అన్ని సౌకర్యాలున్నాయి. దాదాపు 10 గదులు ఖాళీగా ఉన్నాయి. దీని వల్ల ఉన్నత విద్యామండలికి ఆర్థిక భారం పడే అవకాశం కూడా లేదు. ఇప్పటికైనా స్థానిక నేతలు పట్టించుకుంటే కనీసం వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి కాలేజీ వస్తుందని అధ్యాపకులు పలువురు చెబుతున్నారు.

పెంచితే మంచిదే..

ఎక్కువ డిగ్రీ కాలేజీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతున్నా ఫలితం లేదు. గజపతినగం, పార్వతీపురం, గుర్ల, కొత్తవలస ప్రాంతాల్లో కాలేజీ ఏర్పాటుకు అనుమతులు వస్తాయని ఎదురు చూస్తున్నాం. జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఖ్య పెంచితే పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది.

– జి.ఎరుకునాయుడు,
ప్రిన్సిపాల్, సాలూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ.

జిల్లా కేంద్రంలో ఉండాల్సిందే..

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేక 15 ప్రైవేటు కాలేజీలు ఏర్పడ్డాయి. వీటిలో ఫీజుల భారంతో 12,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రధానంగా సైన్స్ కోర్సులున్న డిగ్రీ కళాశాలలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తే పేద కుటుంబాల విద్యార్థులకు ప్రయోజనం ఉంటుంది.

– జె.చంద్రశేఖరరావు,
ఫిజిక్స్ లెక్చరర్, సాలూరు డిగ్రీ కాలేజీ.

మహిళా సంఘాలకు ప్రోత్సాహం

గరుగుబిల్లి(కురుపాం): స్వయం ఉపాధి సాధించేందుకు లఘు పరిశ్రమల స్థాపనకు మహిళా సంఘాలు ముందుకు వస్తే ఐటీడీఏ ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని ఐటీడీఏ పీఓ డాక్టర్ జి.లక్ష్మీ షా అన్నారు. సోమవారం గరుగుబిల్లి మండలంలోని తోటపల్లిలో శివగాయిత్రి మహిళా సంఘం ఏర్పాటు చేసిన ఇటుకల పరిశ్రమను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ మహిళా సంఘానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో రూ.2.50 లక్షల రుణం మంజూరు చేశామని తెలిపారు. సభ్యులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకుని ప్రగతిపై చర్చించుకోవాలని సూచించారు. ఈ పరిశ్రమ ద్వారా ఎన్ని ఇటుకలు తయారు చేసినా, కొనుగోలు చేసేందుకు ఐటీడీఏ సిద్ధంగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం కింద వీట్టికోసం రుణం మంజూరు చేస్తామని వివరించారు. కార్యక్రమంలో జట్టు ట్రస్టీ డి.పారినాయుడు, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు ఎం.ఇందుమతి, ఆర్.శ్రీదేవి, వెలుగు సీసీ పి.ప్రసాద్‌రావు, ఆర్.సత్యనారాయణ, కె.సీతయ్య పాల్గొన్నారు



తోటపల్లిలో ఇటుకల పరిశ్రమను ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీఓ లక్ష్మీ షా

స్వర్ణకారుల సంక్షేమానికి కృషి



బొత్స సత్యనారాయణకు కేక్ తినిపిస్తున్న జనాప్రసాద్, ఇతర వైఎస్సార్ సీపీ నాయకులు

విజయనగరం టౌన్: స్వర్ణకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, నెల్లిమర్ల వైఎస్సార్ సీపీ నాయకుడు జనాప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆయన వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు బొత్స సత్యనారాయణను కలిసి పుష్పగుచ్ఛం అందించి, కేక్ తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణకారుల పరిస్థితి దయనీయంగా ఉందని, వారి అభ్యున్నతికి సంబంధించి పలు అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

సందడిగా నూతన సంవత్సర వేడుకలు



మంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి

విజయనగరం గంటస్తంభం: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా ప్రజలంతా ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీ ప్రముఖులు ఇళ్లల్లోను,ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావును పలువురు జెడ్పీ అతిథిగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు బొత్స సత్యనారాయణ, ఇతర పార్టీ ప్రముఖులకు వారి ఇళ్లకు వెళ్లి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు చెప్పారు. కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను ఆయన క్యాంపు ఆఫీస్, కలెక్టరేట్‌లో కలిసిన పలువురు అధికారులు, సిబ్బంది పూలు, మొక్కలతో శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ పాలరాజు, జేసీ-2 నాగేశ్వరరావు, డీఆర్వో రాజ్‌కుమార్, ఇతర కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. జిల్లాలోని ఇతర అధికారులకు వారి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపేందుకు రావడంతో కార్యాలయాలన్నీ సందడిగా కనిపించాయి.

రెవెన్యూ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

ఈ సందర్భంగా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఏపీ రెవెన్యూ సర్వీసుల సంఘం ముద్రించిన 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు పేడాడ జనార్దనరావు, జిల్లా అధ్యక్షుడు తాడ్డి గోవిందరావు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్మూర్తి, కోశాధికారి రమణరాజు, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు కలెక్టర్‌తో పాటు అక్కడ ఉన్న అధికారులకు క్యాలెండర్లు అందజేశారు.

నాల్గో తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లాకు చెందిన ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం, హౌస్ బిల్డింగ్ సొసైటీ వారు ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.లక్ష్మణరావు, కార్యదర్శి కె.లక్ష్మణరావు, అసోసియేషన్ అధ్యక్షుడు అప్పల నరసయ్య, పట్టణ శాఖ అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి ఎం.గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వాసులకు రెయ్యివీరాస్వామి ఉత్తమ కవితా పురస్కారాలు



అవార్డు అందుకుంటున్న లక్ష్మీనర్సింహం

విజయనగరం టౌన్: జిల్లా వాసులకు రెయ్యి వీరాస్వామి జాతీయ స్థాయి ఉత్తమ కవితా పురస్కారాలు లభించాయి. విశాఖ జిల్లాలో భీమునిపట్నంలోని ఎన్‌జీఓ హోమ్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాలు అందుకున్నారు. పట్టణానికి చెందిన పెంటకోటి లక్ష్మీనర్సింహం రాసిన 'నా ఆశల జవసత్వాలు' అనే కవితకు ఉత్తమ కవితా పురస్కారం పొందారు. అలాగే రఘుమండ, జెడ్పీ పాఠశాలకు చెందిన చిత్ర కళ ఉపాధ్యాయులు ఇనుపకుర్తి చినసత్యనారాయణ రాసిన 'విషాద సాగర గీతం' కవితకు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. వర్ధమాన కవి రత్నాల బాలకృష్ణ రాసిన 'యుద్ధమంటే' కవితకు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారందరినీ జిల్లా సాహితీవేత్తలు, అభిమానులు అభినందించారు.

అంతా అయోమయం..!

- మొదటి ఏడాది డీఎడ్ పరీక్షల నిర్వహణపై స్పష్టత కరువు
- ఏడాది వృథాతో మరింత ఆందోళన
- డీఎస్సీలో అవకాశం కల్పించాలంటూ డిమాండ్
- స్పందించని పాలకులు, విద్యాశాఖ అధికారులు

రామభద్రపురం: విద్యాశాఖ నిర్లక్ష్యం డీఎడ్ విద్యార్థుల పాలిట శాపంగా మారింది. డీఎడ్ కోర్సులో ప్రవేశం పొంది రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకు మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహించకపోవడం విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో ప్రవేశాలు ఆలస్యమై ఇప్పటికే ఓ ఏడాదిని నష్టపోయిన విద్యార్థులు మరో ఏడాది ఆలస్యమైతే తమ పరిస్థితి ఏమిటనే భయం వ్యక్తంచేస్తున్నారు. మొదటి ఏడాది వార్షిక పరీక్షలు నిర్వహించకుండా రెండో సంవత్సరంలోకి విద్యార్థులను ప్రమోట్ చేయడంపై తల్లిదండ్రుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వం చేసిన తప్పుకి ఈ ఏడాది నిర్వహించనున్న టెట్, డీఎస్సీకి అవకాశం కోల్పోతామోనన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 2016–18 అకడమిక్ ఏడాదికి సంబంధించిన డీఎడ్ కోర్సు విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఓవైపు మొదటి ఏడాది వార్షిక పరీక్షలు పూర్తికాక, మరో వైపు ఈ ఏడాది టెట్, డీఎస్సీ నియామకాలు జరుపుతామని ప్రభుత్వం ప్రకటించడంతో... అవకాశం కోల్పోతామోనన్న భయం విద్యార్థుల్లో నెలకొంది.


సాక్షి ముందు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్న డీఎడ్ విద్యార్థులు

ఇదీ పరిస్థితి...

వేణుగోపాలపురంలోని ప్రభుత్వ డైట్ కళాశాలతో పాటు జిల్లాలో మొత్తం 45 వరకు ప్రైవేట్ డీఎడ్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలల్లో సుమారుగా 3,600 మంది వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తునారు. మామూలుగా డీఎడ్ కోర్సు జూన్ నుంచి జూన్ దాకా ఉంటుంది. అయితే విద్యాశాఖ నిర్లక్ష్యం వల్ల 2016 జూన్‌లో ప్రారంభం కావాల్సిన కోర్సుకు 2016 ఆగస్టులో కౌన్సెలింగ్ జరిగింది. వీరికి వాస్తవానికి 2017 విద్యాసంవత్సరం ఆఖరులో జరగాల్సిన మొదటి ఏడాది వార్షిక పరీక్షలు నిర్వహించలేదు. విద్యార్థులను మాత్రం సెకెండియర్‌లోకి ప్రమోట్ చేశారు. అసలు మొదటి ఏడాది పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏడాది వృథా అయితే ఎంత నష్టం జరుగుతుందో విద్యాశాఖ గుర్తించడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. మొదటి, రెండో ఏడాది పరీక్షల షెడ్యూల్ విడుదల చేసి డీఎస్సీకి అవకాశం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

మొదటి ఏడాది వార్షిక పరీక్షలు త్వరగా నిర్వహించాలి...



ప్రభుత్వం డీఎడ్ మొదటి ఏడాది పరీక్షలు త్వరగా నిర్వహించాలి. ఈ పరీక్షలు 2017లో నిర్వహించకపోవడం వల్లే ఈ ఏడాది నిర్వహిస్తున్న డీఎస్సీ, టెట్ పరీక్షలకు అనర్హులమవుతున్నాం. మరలా ఇలాంటి అవకాశం ఎప్పుడు వస్తుందో తెలీయదు. ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు అవకాశం కల్పించాలి.

– ఎస్.రమాదేవి, డైట్ విద్యార్థిని, సీఆర్ఎన్ డైట్ కళాశాల, రామభద్రపురం

ప్రభుత్వ అలసత్వమే కారణం..



ప్రభుత్వ అలసత్వం కారణంగానే డీఎస్సీ, టెట్ పరీక్షలు రాయలేకపోతున్నాం. సకాలంలో డీఎడ్ పరీక్షలు నిర్వహిస్తే బాగుండేది. అలా చేయకపోవడంతో ప్రభుత్వమే మా భవిష్యత్‌ను తీసేసే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి టెట్, డీఎస్సీకి అవకాశం కల్పిస్తే మంచిది.

– టి.మేరీ, డైట్ విద్యార్థిని, సీఆర్ఎన్ డైట్ కళాశాల, రామభద్రపురం

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేవు...



డీఎడ్ మొదటి ఏడాది పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం నుంచి ఏ విధమైన ఉత్తర్వులు లేవు. ప్రైవేట్ కళాశాలలు ఏర్పాటు చేయక మునుపు ఏడాదికేడాది సకాలంలో పరీక్షలు జరిగేవి. ప్రస్తుతం ఎందుకీ పరిస్థితి ఉందో తెలీదు.

– కె.అప్పారావు, ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్, వేణుగోపాలపురం

ప్రజాసంకల్ప యాత్రను జయప్రదం చేయండి

- వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి


కోలగట్లను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

విజయనగరం మున్సిపాలిటీ: రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వైఎస్సార్ సీపీ అధినేత, ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి దిగ్విజయంగా సాగిస్తున్న ప్రజాసంకల్ప యాత్రలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ, పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. తన నివాసంలో సోమవారం ఉదయం నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అంతకుముందు విజయనగరం ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారం అధికారులు స్వాగతం పలికారు. వేద పండితులు కోలగట్లను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో విజయనగరం నగర, మండల పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, నడిపేన శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పీరుబండి జైహింద్ కుమార్, సీనియర్ కౌన్సిలర్లు ఎస్‌వీవీ రాజేష్, రాంపండు, పార్టీ నాయకులు బొద్దాన అప్పారావు, కంటుభుక్త తవిటిరాజు, కనకల ప్రసాద్, సంగంరెడ్డి బంగారునాయుడు, జీవీ రంగారావు, అల్లు చాణక్య, బోడసింగి ఈశ్వరరావు, సత్తరపు శంకరరావు, సోము కోటేశ్వరరావు, రెడ్డి గురుమూర్తి, బాలబ్రహ్మరెడ్డి, మద్రాజు శ్రీను, బట్నాన పైడిరాజు, శనగల శ్రీను, కొసర నారాయణరావు, బొద్దురూ లక్ష్మణరావు, గంట్రేటి సన్యాసిరావు, తాడ్డి సురేష్, నెలపర్తి రాజ్‌కుమార్, పార్టీ మండల నాయకులు భోగిరమణ, సత్తిరాజు, కె.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై టీడీపీ ప్రజాప్రతినిధుల తీరు దుర్మార్గం

- సీపీఐ జిల్లా కార్యదర్శి కామేశ్వరరావు

జవిజయనగరం పూల్‌బాగ్: స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, పలువురు జెడ్పీటీసీ సభ్యులు అధికారులపై దుర్భాషలాడటం దుర్మార్గమని సీపీఐ జిల్లా కార్యదర్శి పి కామేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులను అవమానించడం, వీధి రౌడీల్లా బయటకు రండి చూద్దాం అనే మాటలు ప్రజాస్వామ్యంలో అభ్యంతరకరమన్నారు. అధికారం మీ చేతుల్లో, అవినీతి నిరోధక శాఖ మీ చేతుల్లో ఉందని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం మీకే ఉందని విర్రవీగడం తగదన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రమాణస్వీకారం చేసిన మీరు సాక్షాత్తు జిల్లా యంత్రాంగం, అధికార, ప్రతిపక్షపార్టీ నాయకులంతా పాల్గొన్న సమావేశం లో అత్యంత దుర్మార్గమైన మాటలు ప్రయోగించడాన్ని ఆయన ఖండించారు. ఇటువంటి మాటలు భవిష్యత్‌లో ఎవరు ప్రయోగించినా తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన ఆ ప్రకటనలో హెచ్చరించారు.

జిల్లా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి

- మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొత్స, ఎమ్మెల్సీ కోలగట్ల


మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం మున్సిపాలిటీ: జిల్లా ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖ శాంతులో ఉండాలని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. విజయనగరం పట్టణంలోని కోరాడ వీధిలో గల ఆయన స్వగృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బొత్సకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి పుష్పగుచ్ఛంతో బొత్సకు శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మరిశర్ల తులసితో పాటు అధికారులు, అనధికారులు, వివిధ సంఘాల నాయకులు బొత్సకు అభినందనలు తెలిపారు. పైడితల్లి దేవస్థానం పూజారులు బొత్స సత్యనారాయణ, ఝాన్సీ దంపతులను ఆశీర్వదించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులతో కోరాడ వీధిలో సందడి వాతావరణం నెలకొంది.

2018 ఆనందమయ సంవత్సరం కావాలి

- పార్టీని విజయపథంలో నడిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు


పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం మున్సిపాలిటీ: జిల్లా ప్రజలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు 2018 ఆనందమయ సంవత్సరం కావాలని పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో పార్టీ కార్యకర్తలు సమాజసేవలో ముందుండి పేదల కోసం పనిచేయాలన్నారు. స్థానిక సత్య కార్యాలయంలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వందలాదిగా తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) కేక్‌కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పార్టీని విజయపథంలో నడిపించడంలో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్‌పర్సన్ మరిశర్ల తులసి, డీసీఎంఎస్ చైర్మన్ ఎస్‌వీ రమణరాజు, మాజీ చైర్మన్ గిరిబాబు, జిల్లా నాయకులు పిళ్లా విజయకుమార్, పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, విక్రమ్, మార్క్‌ఫెడ్ డైరెక్ట్ కె.వి. సూర్యనారాయణరాజు, మాజీ ఎంపీపీలు కందిసాయి జగ్గారావు, మత్స విజయ, మత్స సత్యనారాయణ, వర్రి నర్సింహమూర్తి, పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అలజంగి జోగారావు, మాజీ జెడ్పీటీసీలు కంది సూర్యనారాయణ, నూకల కస్తూరి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మారం బాలబ్రహ్మరెడ్డి, మాజీ ఎంఎంసీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు, పి.సంజీవి,గొర్లె రవిబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లెంక వరలక్ష్మి, కౌన్సిలర్లు గాడు అప్పారావు, పిలకా దేవి, పిల్లా పద్మావతి, గంటా చిన్నతల్లి, మాజీ కౌన్సిలర్లు పొట్నూరు పద్మ, పిన్నింటి చంద్రమౌళి, పొట్నూరు వెంకటి, కరణం రమణారావు, పార్టీ నాయకులు డోల మన్మథకుమార్, కనకల రఘురామారావు, ఒమ్మి శ్రీను, తోట మదు, పిళ్లా రామకష్ణ, పి.శ్రీను, చందకర రమణ, దొంతల రమణ, కంది అప్పారావు, తాళ్లపూడి పెంటయ్య, రెడ్డి మనోజ్, కోరాడ సంతోష్, చంటి, సోమునాయుడు, కరుమజ్జిసాయి, రెడ్డి వెంకటేష్, లెంక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లానను కలిసిన శ్రీకాకుళం జిల్లా నేతలు

చీపురుపల్లి: వైఎస్సార్ సీపీ విజయనగరం పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్‌ను శ్రీకాకుళం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతిలు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం కలిసి రావాలని ఆకాంక్షించారు.


బెల్లానకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యేలు కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి

చురుగ్గా రింగ్‌రోడ్డు పనులు


సారికలో పొలాలను చదును చేస్తున్న దృశ్యం

విజయనగరం రూరల్: మండలంలోని చెల్లూరు నుంచి బొండపల్లి మండలం గొట్లాం వరకు నిర్మిస్తున్న రింగ్‌రోడ్డు నిర్మాణం పనులు కొద్ది రోజులుగా జోరుగా సాగుతున్నాయి. రూ.400 కోట్లతో సుమారు 17 కిలోమీటర్లకు పైగా రింగ్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇప్పటికే భూసేకరణ పూర్తికావడంతో మండల పరిధిలోని చెల్లూరు నుంచి గొల్లలపేట, సారిక, జొన్నవలస, గుంకలాం గ్రామాల్లో జేసీబీతో భూమిని చదును చేస్తున్నారు.

'జన్మభూమి'పై సమీక్ష సమావేశం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ రామచంద్రరాజు

విజయనగరం రూరల్: ఐదో విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహణపై మండల పరిధిలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈవో పీవీవీ రామచంద్రరాజు సోమవారం తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండో తేదీ నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల వివరాలను హెచ్‌ఎంలు ఎప్పటికప్పుడే ఎంఆర్‌సీలకు ఫొటోలతో నివేదికలు అందించాలన్నారు. గత మూడేళ్ల కాలంలో పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, రానున్న రెండేళ్లలో నిర్వహించబోయే కార్యక్రమాలు జన్మభూమి కార్యక్రమాల్లో వివరించాలని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, రంగవల్లులు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల, అర్బన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

గ్యాస్ ఏజెన్సీ	బుక్ చేసిన తేదీ	డెలివరీతేదీ
సాయి హెచ్‌పీ(234523)	02	04
ఎస్‌సీఎస్ (224177)	02	04
ఎస్‌వీఆర్ (225810)	02	04
శ్రీనివాస(224301)	02	04

రైతుబజారు ధరలు (సోమవారం)

కూరగాయలు	ధర		
వంగ(తెలుపు)	రూ.32	బంగాళాదుంపలు	రూ.08
వంగ(నలుపు)	రూ.26	అల్లం	రూ.35
టమాటా దేశవాళీ	రూ.12	పచ్చిమిర్చి	రూ.30/38
టమాటా హైబ్రిడ్	రూ. --	వెల్లుల్లి	రూ.38
బెండ	రూ.36	గోరుచిక్కుడు	రూ.23
కాకర	రూ.25	మునక్కాడలు	రూ.65
బీర	రూ.38	కాప్సికమ్	రూ.40
క్యాబేజీ	రూ.20	కీరదోస	రూ.23
పొడుగు చిక్కుడు	రూ.26/30	నక్కదోస	రూ.23
క్యారెట్	రూ.38/44	కంద	రూ.27
దొండ	రూ.26	చామ	రూ.24
బీట్‌రూట్	రూ.32	ఫ్రెంచ్ బీన్స్	రూ.35
ఉల్లిపాయలు	రూ.39	పొటల్స్	రూ.50
		ఆకాకరకాయలు	రూ...

అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలి

- ద్వారకామయి పాఠశాల వ్యవస్థాపకుడు రవికుమార్

విజయనగరం టౌన్:

అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అందరూ సహకరించాలని పట్టణ శివారు పూల్‌బాగ్‌లో ఉన్న ద్వారకామయి అంధుల పాఠశాల వ్యవస్థాపకుడు మాచేపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాఠశాల ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాతలు పూర్తిగా సహకరిస్తే పాఠశాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలమన్నారు. తమ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పాఠశాలగా గుర్తింపు పొందడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. 2018లో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకురాలు మాచేపల్లి ఆశాజ్యోతి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిమార్గమే అనుసరణీయం

శాంతిమార్గమే సర్వజనులకు అనుసరణీయమని పట్టణంలోని కేఎల్ పురం సిటీ చర్చి పాస్టర్ జాన్‌మోజెస్ అన్నారు. సోమవారం స్థానిక సిటీ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాపుల రక్షణకై ఏసు భూమిపై అవతరించాడన్నారు. క్రీస్తు సందేశాన్ని జనులందరికీ అందించాల్సిన బాధ్యత క్రీస్తు ఆరాధకులపై ఉందని చెప్పారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుష్మ మోజెస్, పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.


టౌన్: అంధ విద్యార్థులతో కేక్ కట్ చేయిస్తున్న పలు కళాశాలల విద్యార్థులు, పాఠశాల సిబ్బంది

శుభాకాంక్షలు

విజయనగరం మున్సిపాలిటీ: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయనగరం మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ దంపతులకు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ కార్యాలయంలో

విజయనగరం అర్బన్: బీజేపీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాకలపాటి సన్యాసిరాజు, బవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, సీనియర్ నాయకుడు పి.అశోక్, పట్టణ అధ్యక్షుడు సత్తి అచ్చిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


మున్సిపాలిటీ: కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల



అర్బన్: మొక్కలు నాటుతున్న సీతం కళాశాల విద్యార్థులు

మొక్కలు నాటిన విద్యార్థులు

పట్టణంలోని సీతం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.శశిభూషణరావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధిపతులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

- ఉపాధ్యాయ సంఘాల డైరీల ఆవిష్కరణలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

విజయనగరం అర్బన్: విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు వార్షిక క్యాలెండర్, డైరీలను రూపొందించుకొని అమలు చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ స్వాతిరాణి కోరారు. సోమవారం వివిధ ఉపాధ్యాయ సంఘాలు రూపొందించిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలిత యూటీఎఫ్ జిల్లా కమిటీ డైరీని విడుదల చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు డి.రాము, కె.శేషగిరి, అల్లూరి శివవర్మ, జేఆర్‌సీ పట్నాయక్, ఆనంద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ డైరీ–2018 క్యాలెండర్ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జిల్లా కమిటీ రూపొందించిన క్యాలెండర్, డైరిని జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బీవీ జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శి వీవీఎస్‌వీఎస్ శాంతమూర్తి, అధ్యక్షుడు జాగాన రాము నాయుడు, గౌరవ సలహాదారులు పి.ఈశ్వరరావు, కార్యదర్శులు ఈ.రామునాయుడు, గుప్త, శ్రీహరి, సీహెచ్.రామకృష్ణ, జే.మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ డైరీ–2018 ఆవిష్కరించిన జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి

ఎస్సీ,ఎస్టీ టీచర్ల సంఘం క్యాలెండర్..

ఎస్సీ, ఎస్టీ టీచర్ల సంఘం రాష్ట్ర కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ స్వాతిరాణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చిరంజీవులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాములు, ఆదివిష్ణు, రంగయ్య, త్రినాథరావు, వి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

సిగ్నల్ లైట్లను ఢీకొన్న బస్సు

విజయనగరం టౌన్: పట్టణంలోని లయన్స్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన సిగ్నల్ లైట్లను ఆర్టీసీ బస్సు సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం వంగిపోవడంతో లైట్లు కిందపడి పగిలిపోయాయి. ట్రాఫిక్ ఎస్సై సాగర్‌బాబు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఏటీఎం ఏర్పాటు అభినందనీయం

- పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణి


పీటీసీ ఎంట్రన్స్ వద్ద ఏటీఎం ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ రాజశిఖామణి

విజయనగరం టౌన్: పీటీసీ మెయిన్ గేట్ వద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం ఏర్పాటు చేయడం అభినందనీయమని పీటీసీ ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. ఈ మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పీటీసీలో ఉన్న సిబ్బందికి, శిక్షణార్థులకు, స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ రీజనల్ మేనేజర్ జె.శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ జేఎస్ఆర్ ఆంజనేయులు, పీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో
ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సాక్షి సంప్రదించవలసిన నెంబర్లు
9912440462
8074834728
టోల్ ఫ్రీ నెం. 1800 270 1083 (7AM to 8 PM)

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida b) Echinodermata
c) Protozoa d) Arthropoda

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.


A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.



A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.
iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine



‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
   1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
   2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
   3) శంకరంబాడి సుందరాచార్య
   4) గరిమెళ్ల సత్యనారాయణ
2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
   1) కృష్ణపక్షం 2) ఊర్వశి
   3) ప్రవాసం 4) రుద్రవీణ
3. ‘జారిన గుండె’ పాఠ్యభాగ రచయిత?
   1) మధురాంతకం నరేంద్ర
   2) మధురాంతకం రాజారాం
   3) శాంతి నారాయణ
   4) మధురాంతకం మహేంద్ర
4. ‘జారిన గుండె’ పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
   1) నెల్లూరు 2) కడప
   3) చిత్తూరు 4) గుంటూరు
5. సుమతి శతకకర్త ఎవరు?
   1) సోమన 2) బద్దెన
   3) మారన 4) మంచెన
6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
   1) తేటగీతి 2) ఆటవెలది
   3) చంపకమాల 4) కందం
7. ‘ఒరులేయని యొనరించిన
   నరవర! యప్రియము తనమనంబునకగు తా
   నొరులకు నవిసేయకునికి
   పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’
   ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
   1) బద్దెన 2) తిక్కన
   3) వేమన 4) ఎర్రన
8. ‘మ్రోగిన గంటలు’ పాఠ్యభాగ రచయిత?
   1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
   3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ
9. కరుణశ్రీ అసలు పేరు?
   1) జంధ్యాల శంకరశాస్త్రి
   2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
   3) జంధ్యాల రామశాస్త్రి
   4) జంధ్యాల పాపయ్యశాస్త్రి
10. ఆరుద్ర అసలు పేరు?
    1) భాగవతుల శంకరశాస్త్రి
    2) భాగవతుల సదానంద శాస్త్రి
    3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
    4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి
11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, గేయకావ్యం
    2) గేయకావ్యం, పద కవిత్వం
    3) గేయకావ్యం, వచన కవిత
    4) వచన కావ్యం, పద్య కవిత
12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
    1) డాక్టరేట్ 2) డి. లిట్.
    3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద
13. ‘కుసుమోపదేశం’ పాఠ్యభాగ రచయిత?
    1) దాశరథి కృష్ణమాచార్యులు
    2) వానమామలై వరదాచార్యులు
    3) కాళోజీ నారాయణ రావు
    4) కరుణశ్రీ
14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
    1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
    3) మధురకవి 4) పైవన్నీ
15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, బుర్రకథ
    2) గేయకావ్యం, పద్యకావ్యం
    3) వచన కావ్యం, బుర్రకథ
    4) పద్యకావ్యం, హరికథ
16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) తేటగీతి 2) ఆటవెలది
    3) ఉత్పలమాల 4) కందం
17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
    1) ఎలకూచి బాలసరస్వతి
    2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
    4) వీరేశలింగం పంతులు
18. ‘కలిమిగల లోభికన్నను
    విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’
    అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
    1) వేమన 2) సుమతి
    3) గువ్వల చెన్న శతకం
    4) కుమారి శతకం
19. జాషువా రచించిన ‘శిల్పి’ పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
    1) రెండో భాగం 2) మూడో భాగం
    3) ఐదో భాగం 4) మొదటి భాగం
20. ‘అతిథి మర్యాద’ పాఠ్యభాగ రచయిత?
    1) కరుణశ్రీ 2) ఉషశ్రీ
    3) స్మితశ్రీ 4) హితశ్రీ
21. ఉషశ్రీ పూర్తిపేరు?
    1) చామర్తి కనకయ్య
    2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
    3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
    4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ
22. నరసింహ శతకకర్త ఎవరు?
    1) మారద వెంకయ్య
    2) శేషప్ప కవి
    3) గోగులపాటి కూర్మనాథ కవి
    4) ఉత్పల సత్యనారాయణాచార్యులు
23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    1) ఉత్పలమాల 2) చంపకమాల
    3) సీసం 4) కందం
24. ‘పత్రికొకటియున్న పదివేల సైన్యమూ
    పత్రికొక్కటున్న మిత్రకోటి..’
    అని చెప్పిన శతకకర్త?
    1) వేమన 2) బద్దెన
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) గువ్వల చెన్నడు
25. సభారంజన శతకకర్త ఎవరు?
    1) నార్ల వెంకటేశ్వరరావు
    2) ఏలూరుపాటి అనంతరామయ్య
    3) పక్కి వెంకట నరసయ్య
    4) గుండవరపు లక్ష్మీనారాయణ
26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
    1) తేటగీతి 2) కందం
    3) ఆటవెలది 4) చంపకమాల
27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
    1) మారద వెంకయ్య
    2) కంచర్ల గోపన్న
    3) నార్ల వెంకటేశ్వరరావు
    4) కొండూరి వీర రాఘవాచార్యులు
28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
    1) కందం 2) ఉత్పలమాల
    3) ఆటవెలది 4) సీసం
29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును
    తిండి జీర్ణమైన నిండు బలము..’
    ఈ పాదాలు ఏ శతకం లోనివి?
    1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
    3) సభారంజన శతకం
    4) మిత్ర సాహస్రి శతకం
30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు–హద్దులు’ పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
    1) కథానిక 2) నాటిక
    3) నాటకం 4) గల్పిక
31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
    3) మహా ప్రస్థానం 4) సిప్రాలి
32. మార్క్సిస్టు ప్రణాళిక ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
    1) జయభేరి 2) ప్రతిజ్ఞ
    3) నవ కవిత 4) దేశ చరిత్రలు
33. ‘మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
    1) దాశరథి 2) సినారె
    3) శ్రీశ్రీ 4) ఆరుద్ర
34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
    1) రేడియో నాటికలు
    2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
    4) చరమరాత్రి కథలు
35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
    1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
    2) వేలూరి శివరామశాస్త్రి
    3) మాడపాటి హనుమంతరావు
    4) మునిమాణిక్యం నరసింహారావు
36. ‘ప్రకృతి ఒడిలో’ పాఠ్యభాగ రచయిత?
    1) ఎ.బి.కె. ప్రసాద్
    2) నార్ల వెంకటేశ్వరరావు
    3) కొడవటిగంటి కుటుంబరావు
    4) నండూరి రామ్మోహనరావు
37. ‘సందేశం’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) దాశరథి 2) బోయి భీమన్న
    3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి
38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
    1) బోయి భీమన్న
    2) తుమ్మల సీతారామమూర్తి
    3) ఎస్.టి. జ్ఞానానంద కవి
    4) జాషువా
39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
    1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
    3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర
40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) మునిమాణిక్యం నరసింహారావు
41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
    1) కుంకుడాకు 2) ఎంపు
    3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ
42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
    1) కాళీపట్నం రామారావు
    2) చాగంటి సోమయాజులు
    3) అట్టాడ అప్పలనాయుడు
    4) గెంటాడ గౌరినాయుడు
43. ‘ప్రకటన’ పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) గోరువంకలు 2) తిలక్ కథలు
    3) అమృతం కురిసిన రాత్రి
    4) తిలక్ నాటికలు
44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, కథానిక
    2) వచన కవిత్వం, నాటిక
    3) గేయకావ్యం, కథానిక
    4) ఖండకావ్యం, నాటకం
45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
    1) మూర్తిదేవీ పురస్కారం
    2) కబీర్ సమ్మాన్ పురస్కారం
    3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
    4) జ్ఞానపీఠ్ పురస్కారం
46. ‘ఆలోచనం’ పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
    1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
    3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ
47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
    1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
    3) తిమిరంతో సమరం 4) పునర్నవం
48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
    1) విశ్వనాథ సత్యనారాయణ
    2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
    3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
    4) దాశరథి
49. ‘కరపత్రం’ పాఠ్యభాగ మూల రచయిత?
    1) ఆచార్య జి. నాగయ్య
    2) ఆచార్య గల్లా చలపతి
    3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
    4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి
50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
    1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
    3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం
51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య
52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరం పరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
    1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
    3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం
53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
    1) మారద వెంకయ్య
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
    4) కంచర్ల గోపన్న
54. రాజశేఖర శతకకర్త ఎవరు?
    1) బమ్మెర పోతన 2) ధూర్జటి
    3) సత్యవోలు సుందర కవి
    4) అయ్యలరాజు రామభద్రుడు
55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
    1) కూచిమంచి తిమ్మకవి
    2) పోతన 3) పాల్కురికి సోమన
    4) ధూర్జటి
56. ‘గాజుం బూస యనర్ఘ రత్నమగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
    1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
    3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం
57. ‘ఆడిన మాట’ పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
    1) హరిశ్చంద్రోపాఖ్యానం
    2) భోజరాజీయం 3) శివతాండవం
    4) ఆంధ్రావళి
58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసార్ణవం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
    1) కథాకావ్యం, ఛందోగ్రంథం
    2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
    3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
    4) గేయకావ్యం, ఛందోగ్రంథం
59. ‘స్వభాష’ పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
    1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
    2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
    3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
    4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి
60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
    1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
    2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
    3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
    4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ – 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.


వివరాలు..

- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



కేరింత

హోరెత్తించే సంగీతం వినిపిస్తుంటే.. పాదాలన్నీ లయబద్ధంగా నాట్యం చేస్తుంటే.. పట్టలేనంత పరవశం పెల్లుబుకుతుంటే.. యువత కేరింతలు కొట్టింది. ఉత్సాహం కెరటమై ఎగసింది. కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా విజయనగరం వీధులు కళకళలాడాయి. వైఎస్ఆర్ సర్కిల్ రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి ఘనంగా వేడుకలు జరిగాయి. డీజే బాక్సుల్లో వినిపించిన హుషారైన పాటలకు యువతీ యువకులు ఉత్సాహంగా నర్తించారు.



యువతీ యువకుల కేరింతలు.. నృత్యాలు

ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం









ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పైడితల్లి అమ్మవారి ఆలయం ముందు భక్తులు



పైడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు



7న జిల్లా ఖోఖో సంఘం కార్యవర్గ ఎన్నిక

విజయనగరం మున్సిపాలిటీ: జిల్లా ఖోఖో సంఘం కొత్త కార్యవర్గ ఎన్నికను ఈనెల 7 నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారి ఎం.పి.సిహెచ్.మౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు మున్సిపల్ కస్పా ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనున్న ఎన్నికలో ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొనాలని కోరారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

● ఐటీడీఏ పీఓ డాక్టర్ లక్ష్మీశ



చిరుధాన్యాల ప్రచార కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీఓ డాక్టర్ లక్ష్మీశ

పార్వతీపురం: చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతంగా జీవించగలమని ఐటీడీఏ పీఓ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. శ్రీ వెంకటేశ్వర కళామందిర్ ఆవరణలో జట్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల ప్రచార కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం సినిమాహాల్‌కు ఎంతోమంది వస్తుంటారని, అందరికీ తెలుస్తుందనే ఉద్దేశంతో ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి రసాయన ఎరువులు వేయకుండా కేవలం సేంద్రియ ఎరువులతో పండించిన రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇలాంటి చిరుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతున్నప్పటికీ సరైన మార్కెట్ సదుపాయం, మద్దతు ధర లేవన్నారు. మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో కళామందిర్ అధినేత మణికుమార్, జట్టు వ్యవస్థాపకుడు డొల్లు పారినాయుడు, డాక్టర్ వసంతకుమార్ పాల్గొన్నారు.

5న బొబ్బిలిలో ముఖ్యమంత్రి పర్యటన

బొబ్బిలి:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 5న బొబ్బిలిలో పర్యటించనున్నట్టు సమాచారం. పర్యటన ఏర్పాట్లపై పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సంస్థానం ఉన్నత పాఠశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి స్పష్టమయిన ఆదేశాలు రాలేదని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తూముల భాస్కరరావు విలేకర్లకు తెలిపారు.

నేటినుంచి కుచ్ బెహర్ అండర్-19 క్రికెట్ మ్యాచ్

● తలపడనున్న ఆంధ్ర–గుజరాత్ జట్లు



డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ క్రికెట్ స్టేడియంలో సాధన చేస్తున్న ఆంధ్రా క్రీడాకారులు



సాధన చేస్తున్న గుజరాత్ క్రీడాకారులు

విజయనగరం మున్సిపాలిటీ: డెంకాడ మండలం చింతలవలసలో డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ క్రికెట్ మైదానం మరో జాతీయ మ్యాచ్‌కు అతిధ్యం ఇవ్వనుంది. నాలుగు రోజుల పాటు జరగనున్న కుచ్ బెహర్ అండర్–19 టోర్నీ చివరి మ్యాచ్ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్–గుజరాత్ జట్లు తలపడనుండగా టోర్నీ మొత్తంలో ప్రతిభ కనబరుస్తున్న గుజరాత్ జట్టును విజయం ఊరిస్తోంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశాలున్నట్టు ఏసీఏ అధికారులు పేర్కొన్నారు. పాయింట్ల పట్టికలో వెనుకంజలో ఉన్న ఆంధ్రప్రదేశ్ జట్టు గెలిచినా ప్రయోజనం దక్కని పరిస్థితి. ఇరు జట్లు సోమవారం మైదానంలో ముమ్మర సాధన చేశాయి. మంగళవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే మ్యాచ్‌కు అంపైర్లుగా గౌరవ్ వశిష్ట్, రవికుమార్, సత్రజిత్ లహిరి వ్యవహరించనున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.దేవవర్మ, ఉపాధ్యక్షుడు ఎం.వాసుదేవరాజు, ఏసీఏ అడ్మినిస్ట్రేషన్ అధికారి జె.త్రినాథ్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు.

యువజనోత్సవ పోటీల విజేతలు




జిల్లాస్థాయి యువజనోత్సవ పోటీల విజేతలు

విజయనగరం అర్బన్: విశాఖలో ఈ నెల 2న జరిగే అంతర్ యూనివర్శిటీ యువజనోత్సవ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లలో మహరాజా పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లున్నారు. ఈ విషయాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ కే.రమణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజనోత్సవాల జిల్లా స్థాయి క్విజ్, చిత్రలేఖనం, గ్రూప్ డ్యాన్స్‌లలో ప్రథమ స్థానాలు సాధించిన విజేతలను డైరెక్టర్ డాక్టర్ ఐ.భాస్కరరెడ్డి అభినందించారు. విజేతలకు జ్ఞాపికలను అందజేశారు.

గురుదత్త కోచింగ్ సెంటర్ TET + DSC
SGT/SA(All)-5000/-
Only TET Fee-2500/- బ్యాచ్ ప్రారంభం 04-01-18 (8AM)
Opp. Big C, విజయనగరం
9966240529, 8985489769

శ్రీగాయత్రి TPT (I&II) కోచింగ్ సెంటర్
M.A, TPT, Ph.D, NET & JRF
M.A, TPT, Ph.D, NET
క్లాసులు ప్రారంభమైనవి (9am to 1pm)
Opp. IDBI Bank, విజయనగరం
9603053573, 8897661401






జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాలెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డై ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి